

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 28 మే 2024 | 11 పేజీలు




# గుట్కాపై సర్కారు కన్నెర్ర

- యువతపై తీవ్ర దుష్ప్రభావం
- సామాన్యుల జీవితాలతో చెలగాటం
- ప్రభుత్వ నిర్ణయంతో పేద కుటుంబాల హర్షాతిరేకాలు
- ఏడాది పాటు నిషేధం

2 లో




సూర్య కాల్వ శ్రీరాంపూర్

సామాన్యుల జీవితాలతో చెలగాటమాడుతున్న గుట్కా, పాన్ మసాలాలపై ప్రభుత్వం కన్నెర్రజేసింది. రాష్ట్రంలో గుట్కా తయారీ, అమ్మకాలు, పాన్ మసాలా అమ్మకాలపై రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాటు నిషేధాన్ని విధించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యానికి హానికరమైన గుట్కాను నిషేధించాలని ప్రభుత్వ నిర్ణయం మేరకు రాష్ట్ర ఆహార భద్రత శాఖ కమిషనర్ ఈనెల 24 నుండి ఏడాది పాటు నిషేధం విధిస్తూ.. ఉత్తర్వులు జారీ చేసింది.

## ఓట్ల లెక్కింపునకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి..

- నాలుగో తేదీ వరకు అప్రమత్తంగా ఉండాలి
- స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రతను ఎప్పటికప్పుడు పరిశీలించాలి
- భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్
- ఓట్ల లెక్కింపుకు సంబంధించి ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

సూర్య కరీంనగర్ ప్రతినిధి

వచ్చేనెల నాలుగో తేదీన జరిగే ఓట్ల లెక్కింపునకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఆదేశించారు. సోమవారం ఢిల్లీలోని తన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఈవోలు, జిల్లా కలెక్టర్లు, ఇతర అధికారులతో ఓట్ల (మిగతా 2లో)





## కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి జన్మోత్సవాలు ఘనంగా నిర్వహణ

- అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ టి. ఎస్. దివాకర



సూర్య జగిత్యాల ప్రతినిధి

ఈ నెల 30 నుండి జూన్ 1 వ తేదీ వరకు కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి జన్మోత్సవాల కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ టి. ఎస్. దివాకర అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో హనుమాన్ ఉత్సవాలలో భాగంగా నిర్వహించే (మిగతా 2లో)

## మూడు కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన ఉండాలి

- కొత్త చట్టాలతో ప్రజలకు మరింత సమర్థవంతమైన పోలీసు సేవలు
- పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాసులు

సూర్య-గోదావరిఖని:

దేశంలో నేర న్యాయవ్యవస్థను పూర్తిగా మార్చేందుకు తీసుకున్న చర్యల్లో భాగంగా భారత హెూం మంత్రిత్వ శాఖ రూపొందించిన మూడు కొత్త క్రిమినల్ చట్టాలపై ఆయా పోలీస్ స్టేషన్ లలో పనిచేసే పోలీసు అధికారులు, సిబ్బంది పూర్తి అవగాహన కలిగి (మిగతా 2లో)



## గ్రీవెన్స్ డే ద్వారా బాధితులకు సత్వర న్యాయం

2 లో

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

సూర్య, రాజన్న సిరిసిల్ల.



# గుట్కాపై సర్కారు కన్నెర్ర

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

యువతపై ప్రభావం చూపుతున్న డ్రగ్స్, గంజాయిలపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుంది. ఈ క్రమంలోనే ప్రజల ఆరోగ్యానికి హానికరమైన గుట్కాను నిషేధించాలని నిర్ణయించుకొని, ఏడాది కాలం నిబంధనలు అమల్లో ఉంటాయని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. గుట్కా పాన్ మసాలాలో ఆరోగ్యానికి హాని కలిగించే పోగాకు, నికోటిన్ ఉండటం మూలంగానే వాటిని నిషేధించినట్లు తెలుస్తోంది. గుట్కాను తయారుచేసిన నిల్వ ఉంచిన విక్రయాలు జరిపిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించిన విషయం తెలిసిందే.

**రవాణా, విక్రయాలపై నిషేధం..**

తాజా ఉత్తర్వులతో ఆహార భద్రత ప్రమాణాల చట్టం 2006 లోని సెక్షన్ 30లోని సబ్ సెక్షన్ (2) లోని క్లాజ్ (ఏ) మేరకు పోగాకు, నీకోటిన్ లను, పౌచ్ లు, ప్యాకేజీ , కంటైయినర్లు తదితర వాటిల్లో ప్యాక్ చేసిన , గుట్కా, పాన్ మసాలా తయారీ, నిలువ, పంపిణి, రవాణా విక్రయాలపై నిషేధాన్ని అమల్లోకి తెచ్చింది. నార్కోటిక్ బ్యూరోతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో గుట్కా తయారి అమ్మకాలపై చర్చించిన నేపథ్యంలో నిషేధం విధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

**గుట్కాతో జీవితాలు అంధకారం..**

గుట్కాలు తినడం వల్ల ప్రాణాంతక క్యాన్సర్ మహమ్మారి బారిన పడే అవకాశం ఉందని తెలిసిన లెక్కచేయకుండా మగవారు తినడంతో కుటుంబంలోని భార్యా, పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొందరు భర్త ఆరోగ్యం దెబ్బతినడం కారణంగా ఆర్థిక స్తోమత లేక వైద్యం చేయించుకోలేక ప్రాణనష్టం జరుగుతున్న ఏమి చేయలేని పరిస్థితులు ఉన్నాయి.

ఇప్పటికే ఒకపక్క డ్రగ్స్ గంజాయితో యువత పెడదారి పడుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. గుట్కా ను తిని యువత భయంకరమైన వ్యాధుల బారిన పడుతున్నారు. వ్యాధి బారిన పడుతున్న యువత ప్రాణాలకు భరోసా లేకుండా పోయింది. 18 సంవత్సరాలు నిండని వారికి కూడా గుట్కాలు విక్రయించడంతో భావితరం కూడా గుట్కా లకు బానిసలుగా మారుతున్నారు. గుట్కా అమ్మకాల విషయంలో ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకొని పూర్తి నిషేధం విధించాలని ప్రజల నుండి పెద్ద ఎత్తున అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

**అడ్డూ అదుపు లేని దందా..**

కాల్వ శ్రీరాంపూర్ మండలంతో పాటు జిల్లా, మారుమూల పల్లెలతో పాటు, పట్టణాల్లో గుట్కా వ్యాపారంతో యువత ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం పడుతుందని అభిప్రాయాలు ఉన్నాయి. గుట్కాలను ఎక్కువగా వినియోగించేది మధ్యతరగతి, సామాన్య ప్రజలే కావడంతో పేద ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుంది. దీంతో భయంకరమైన క్యాన్సర్ వాది బారిన పడుతున్నారు. గతంలో సైతం ఈ వ్యాధితో మృతి చెందిన దాఖలాలు ఉన్నాయి.

**తాత్కాలిక బ్రేక్ తో కాసుల వర్షం..**

గుట్కా, తంబాకు లాంటి మత్తు పదార్థాలపై ఇప్పటివరకు నిషేధాన్ని తాత్కాలికంగా తొలగించడంతో వ్యాపారులకు కాసుల వర్షం కురిసింది. అదే అదునుగా భావించిన గుట్కా డాన్లు మరింత రెచ్చిపోయి పల్లెలు పట్టణాలు అని తేడా లేకుండా గుట్కా దందాకు అడ్డు అదుపు లేకుండా పోయింది. రాష్ట్రంలో గుట్కా నిషేధంపై గతంలో కోర్టు ఇచ్చిన స్టేతో బ్రేకులు పడడంతో గత కొన్ని రోజుల నుండి పోలీసులు, సంబంధిత అధికారులు గుట్కా వ్యాపారులపై, గుట్కా నిలువలపై దాడులు నిలిపివేశారు. అడ్డు చెప్పేవారు లేకపోవడంతో గుట్కా వ్యాపారం మొన్నటి వరకు జోరుగా సాగింది. పక్క రాష్ట్రాల నుండి గుట్కా పెద్ద ఎత్తున మండలంలోకి దిగుమతి జరిగేది.

**కాల్వ శ్రీరాంపూర్ అడ్డా.. అర్ధరాత్రి దిగుమతి..!**

గతంలో కొందరు కాల్వ శ్రీరాంపూర్ మండలం కేంద్రంగా గుట్కా దందాను మూడు పువ్వులు ఆరుకాయలుగా నడిపించారు. తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన చతిస్గడ్ నుంచి అర్ధరాత్రి వేళ అక్రమంగా గుట్కా ప్యాకెట్లను రాష్ట్రంలోని ఏజెన్సీ మండలాలైన తదితర మండలాలకు తరలించి బహిరంగంగానే విక్రయించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన గుట్కా వ్యాపారులు పలుమార్లు పోలీసులకు చిక్కిన సంఘటనలు కోకొల్లలు. పక్క రాష్ట్రాలైన చత్తీస్గడ్, మహారాష్ట్ర ల నుండి కాకుండా గోదావరిఖని, నిజాంబాద్, సిరిసిల్ల తదితర ప్రాంతాల నుండి గుట్కా ప్యాకెట్లను అక్రమంగా మారుమూల గ్రామాలకు తరలించి విక్రయాలు జరిపేవారు. ఎట్టకేలకు ప్రభుత్వం ఏడాది పాటు నిషేధం అమలు చేయడంతో గుట్కా వ్యాపారం గుదిబండగా మారింది.

**గుట్కా నిషేధంపై హర్షనీయం..**

తెలంగాణ ప్రభుత్వం గుట్కా విక్రయాలపై నిషేధం విధించడం హర్షనీయమని ఇది చారిత్రాత్మక నిర్ణయం అని ప్రజలు పేర్కొంటున్నారు. యువకులు గుట్కా మహమ్మారి బారిన పడకుండా పోగాకు నియంత్రణ చర్యలు చేపట్టడం పై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏడాది పాటు కాకుండా పూర్తిస్థాయిలో గుట్కా పాన్ మసాలా అమ్మకాలపై నిషేధాన్ని విధించాలని ప్రజలు కోరుతున్నారు.

## కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి జన్మోత్సవాలు ఘనంగా నిర్వహణ

(మొదటి పేజి తరువాయి)

కార్యక్రమాలు, ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30 నుండి జయంతి కార్యక్రమాలు జరుగనున్న నేపథ్యంలో 29 వ తేదీలోగా ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలని, క్రింది స్థాయి ఉద్యోగులతో సమన్వయం చేసు కుంటూ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 30 వ తేదీన భద్రాచలం నుండి పట్టువస్త్రాలను తెప్పించడం జరుగు తుందని, వాటిని శోభయాత్ర ద్వారా కళాకా రులచే కార్యక్రమాల ద్వారా స్వామి వారికి అలంకరించడం జరుగుతుందని తెలిపారు. దేవాలయాల పరిసరాల్లో కలర్స్ వేయించడం జరిగిందని, 3 రోజుల పాటు లైటింగ్, హోర్డింగ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 31 వ తేదీ రాత్రి నుండి జూన్ 1 వ తేదీ ఉదయం వరకు సుమారు లక్షన్నర మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, 30 వేల మంది మాల విరమణ చేస్తారని తెలిపారు. ఈ 3 రోజుల పాటు 14 కౌంటర్లను ఏర్పాటు చేసి సుమారు 4 లక్షల ప్రసాదాలను అందుబాటులో పెట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆలయ ప్రాంగణంలో 64 సి. సి. కెమెరాలు ఉండగా అదనంగా 50 సి. సి. కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, 6 మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉండే విధంగా చూడాలని సూచించారు. అలాగే 3 రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని, రోజులు 30 ప్రోగ్రాంలు లు ఉదయం నుండి సాయంత్రం వరకు ఉంటాయని తెలిపారు. ఇందుకోసం ఒక వేదికను ఏర్పాటు చేసి 100 మంది కూర్చునే విధంగా సీటింగ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. అలాగే భక్తులకు ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు కొండపైకి వెళ్లేందుకు ఆర్. టి. సి. బస్సులను 4 కి పెంచాలని, 7 పార్కింగ్ స్థలాల్లో కచ్చితంగా ట్రిప్స్ వేయాలని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని ఆదేశించారు. కోనేరు వద్ద భక్తులు అధిక సంఖ్యలో స్నానం ఆచరించే వీలు ఉన్నందున ఎప్పటికప్పుడు నీటిని శుభ్రం చేయించాలని మున్సిపల్ అధికారులను, భక్తులకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని మిషన్ భగీరథ అధికారులను, 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలని విద్యుత్ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూదన్, జెడ్పీ సి. ఇ. ఓ. రఘువరన్, డి. ఎస్పీ., రఘు చందన్, కొండగట్టు ఆలయ ఈ. ఓ. చంద్ర శేఖర్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, కలెక్టరేట్ ఏ. ఓ. హన్మంత రావు, వివిధ శాఖల అధికారులు, మున్సిపల కమిషనర్లు, ఎంపీడీఓలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే ద్వారా బాధితులకు సత్వర న్యాయం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాత్యం తెలిపారు. సోమవారం ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 24 ఫిర్యాదులు స్వీకరించామన్నారు. బాధితుల ఫిర్యాదులపై ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు.భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని అధికారులకు సూచించారు.గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామని ఎస్పీ తెలిపారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ వెల్లడించారు.

## ఓట్ల లెక్కింపునకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి..

(మొదటి పేజి తరువాయి)

లెక్కింపునకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు జాగ్రత్తలు, సూచనలను జారీ చేశారు. కరీంనగర్ కలెక్టరేట్ లోని ఎన్ఐసీ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేశాయ్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు ఉదయం సాయంత్రం ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్ ల వద్ద భద్రతను పర్యవేక్షించాలని పేర్కొన్నారు. గట్టి భద్రత ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని తెలిపారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఈవీఎంలను జాగ్రత్తగా తీసుకెళ్లాలని సూచించారు. ఈవీఎంలు సరిగా ఉన్నాయా లేదా అని సరి చూసుకోవాలని తెలిపారు. ఏజెంట్ల సమక్షంలో పారదర్శకంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించాలని పేర్కొన్నారు. ఎక్కడ ఎలాంటి తప్పిదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. కౌంటింగ్ హాలు వద్ద గట్టి భద్రతను ఏర్పాటు చేయాలని వివరించారు. కేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనల కనుగుణంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను చేపట్టాలని ఆదేశించారు. పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించారని అభినందనలు తెలిపారు. ఇదేవిధంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. అధికారులందరూ బాధ్యతయుతంగా విధులు నిర్వర్తించాలని, నిర్లక్ష్యానికి ఎక్కడ చోటు ఉండవద్దని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ పవన్ కుమార్, జడ్పీ సీఈఓ శ్రీనివాస్, పరిశ్రమల శాఖ జీఎం నవీన్ కుమార్, మైనింగ్ శాఖ ఏడి రామాచారి, డీపీఓ రవీందర్, డిఆర్డిఓ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## మూడు కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన ఉండాలి

(మొదటి పేజి తరువాయి)

ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు అన్నారు. జూలై 1 నుంచి భారత ప్రభుత్వం నూతన నేర న్యాయ చట్టాలు-2023 అమలులోకి తీసుకురానున్న నేపథ్యంలో పలు కేసుల దర్యాప్తు, విచారణలో పాటించాల్సిన నూతన విధానాలపై ప్రతి పోలీసు కు పూర్తి పరిజ్ఞానం ఉండాలని వివరించారు. ఈ మేరకు సోమవారం ఇక్కడి పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ అధికారులకు, సిబ్బందికి మూడు కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం అనే మూడు కొత్త చట్టాలపై ప్రతి పోలీసు అధికారికి, సిబ్బందికి అవగాహన ఉంటేనే రాబోయే రోజుల్లో బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఏ విధంగా స్వీకరించాలి, ఏ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలి, స్టేషన్ బెయిల్ కు ఎవరు అర్హులు, చార్జీషీట్ ఎలా తయారు చేయాలి, నిందితులకు శిక్షలు ఖరారు చేయడంలో దర్యాప్తు అధికారులు ఎలా వ్యవహరించాలి అనే విషయాలు తెలియడం జరుగుతుందని చెప్పారు. భారత న్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ వస్తోందని, అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాల రూపకల్పన జరిగిందని చెప్పుకొచ్చారు. ఇప్పుడు అమలులోకి రానున్న నూతన చట్టాలు శాంతిభద్రతల పరిరక్షణలో మైలురాయిగా నిలుస్తాయని, నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్థవంతంగా పోలీసు సేవలందించేందుకు వీలవుతుందని వివరించారు. ప్రతి ఒక్కరూ కొత్త చట్టాలలోని నూతన అంశాలను నేర్చుకోవాలని, పాత విధానాలకు స్వస్తి పలకాలని, నూతన సెక్షన్ల ప్రకారం మాత్రమే వివిధ రకాల కేసులను నమోదు చేయాల్సి ఉంటుందని సీపీ శ్రీనివాసులు సూచించారు. కమీషనరేట్ పరిధిలోని పోలీస్ అధికారులకు, సిబ్బంది కి తెలంగాణ పోలీస్ అకాడమీ లో నూతన చట్టలపై శిక్షణ పొందిన అధికారులతో బ్యాచ్ ల వారిగా నెల రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమం లో కమిషనరేట్ అడిషనల్ డీసీపీ(అడ్మిన్) సి.రాజు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, సిసిఆర్బీ ఇన్స్పెక్టర్ బుద్దె స్వామి తోపాటు కమిషనరేట్ పరిధిలోని సీఐలు, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
జగిత్యాల
మంగళవారం 28 మే 2024



# సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

## - కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి - జాతీయ ఆరోగ్య మిషన్ జగిత్యాల ఇంచార్జ్ వెన్న మహేష్

సూర్య జగిత్యాల



ఎన్.హెచ్ఎం ఆల్ క్యాడర్స్ కు సంబంధించిన ఉద్యోగులను రెగ్యులరేషన్ చేయాలని అలాగే సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని జాతీయ ఆరోగ్య మిషన్ (ఏఐటీయూసీ) జగిత్యాల ఇంచార్జ్ వెన్న మహేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం జగిత్యాల లో మాట్లాడుతూ 2018 నుండి 2024 వరకు ఆల్ క్యాడర్స్ కు 510 జీవో ప్రకారం వేతనం పెంచాలని, ఎన్.హెచ్ఎం చాలా సంవత్సరాలుగా సేవలందిస్తున్న ఆల్ క్యాడర్స్ ఉద్యోగులను ఉద్యోగ భద్రత కల్పించాలని హెల్త్ కార్డ్స్ ఇవ్వాలన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ ఉద్యోగికి, వారి కుటుంబ సభ్యులకి ఆరోగ్య పరిరక్షణ కల్పించాలన్నారు. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా మూలవేతనం చెల్లించాలని కోరారు. ఎన్.హెచ్ఎం ఆల్ క్యాడర్స్ ఉద్యోగులను రెగ్యులర్ నియామకాలలో వయసుతో నిమిత్తం లేకుండా 80 శాతం వెయిటేజ్ ద్వారా నియామకాలు చేపట్టాలని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖలో ఉన్న ఖాళీలలో ఎన్.హెచ్ఎం ఉద్యోగులను క్యాడర్ వైస్ విలీనము చేయాలని అన్నారు. ఎన్.హెచ్ఎం మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు 180 రోజులు వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని, ఎన్.హెచ్ఎం ఉద్యోగులందరికీ సంవత్సరానికి 35 క్యాజువల్ లీవ్స్ మంజూరి చేయాలన్నారు. ఎన్.హెచ్ఎం ఉద్యోగి మరణించినట్లయితే వారి కుటుంబంలో ఒకరికి అర్హతను బట్టి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఎన్.హెచ్ఎం జీఓ నంబర్ 510 లో మిస్ అయిన క్యాడర్లందరికీ కూడా వేతనం పెంచే విధంగా ఒక నూతన కమిటీని వేసి న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఇప్పటికే 6 రాష్ట్రాలలో హర్యానా, మణిపూర్, హిమాచల్ ప్రదేశ్ , మహారాష్ట్ర, పంజాబ్, ఒడిస్సా రాష్ట్రాలలో ఎన్.హెచ్ఎం ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేసారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా ఆఫీస్ బాయ్ నుండి నర్సింగ్ ఆఫీసర్ వరకు ఆల్ క్యాడర్స్ ఉద్యోగులను తెలంగాణ లో ఎన్.హెచ్ ఎం వెంటనే క్రమబద్ధీక రించాలన్నారు.



## కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన తప్పనిసరి

### - అదనపు ఎస్పీ వినోద్ కుమార్

సూర్య జగిత్యాల ప్రతినిధి

జులై 1 తేది నుంచి అమల్లోకి రానున్న కొత్త క్రిమినల్ చట్టాలపై పోలీసు అధికారులు, సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు ఎస్పీ వినోద్ కుమార్ అన్నారు. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కొత్త చట్టాలపై అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ కొత్తగా రూపొందించిన మూడు చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియ 2023, ఈ మూడు చట్టాలు రానున్న జూలై 1, 2024 నుండి అమలులోకి రానున్నాయి. అందులో బాగంగా జిల్లాలోని ఉన్న పోలీసు అదికారులకు , సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ మూడు కొత్త క్రిమినల్ చట్టాలలో సమకాలీన కాలం, వాడుకలో ఉన్న సాంకేతికతలకు అనుగుణంగా అనేక కొత్త నిబంధనలు చేర్చడం జరిగిందని, బాధిత వ్యక్తుల హక్కులను పరిరక్షించడం, నేరాల విచారణను సమర్థవంతంగా నిర్వహించడానికి అనుగుణంగా కొత్త క్రిమినల్ చట్టాలకు చాలా రూపొందించడం జరిగిందని అన్నారు. క్రిమినల్ చట్టాల సూక్ష్మ నైపుణ్యాలను కొత్త సాంకేతిక పరిజ్ఞానం ఉన్న సమాజానికి వాటి ఆచరణాత్మక ఉపయోగం, చుట్టూ జరుగుతున్న నేరాల గురించి అదనపు ఎస్పీ వివరించారు. కొత్త చట్టాల వర్తింపు, నేరాలు దానికి సంబంధించిన కేసులతో వ్యవహరిస్తున్నప్పుడు వాటిని ఎలా గ్రహించాలనే దానిపై పోలీసు శాఖకు చెందిన డిఎస్పీ నుండి కానిస్టేబుల్ అధికారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

సూర్య మల్లాపూర్



నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మల్లాపూర్ ఎస్ఐ లక్ష్మయ్య అన్నారు. మెట్ పల్లి సిఐ ఆదేశానుసారం వ్యవసాయ శాఖ ఏఈ తో మండలంలోని ఫర్టిలైజర్ షాప్ లలో సోమ వారం ఆకస్మిక తనిఖీ జరిపారు. ఈ సందర్భంగా నకిలీ విత్తనాలు విక్రయిస్తూ రైతులను మోసం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నకిలీ విత్తనాల అమ్మకాలకు పాల్పడినట్లు తెలిస్తే రైతులు పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఇక్కడ ఏఈ గజానంద్, కానిస్టేబుల్ తిరుపతి వున్నారు.



## ఎన్టీఆర్ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

సూర్య -కోరుట్ల

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను విజయవంతం చేద్దామని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చినారు. నియోజకవర్గంలోని ఎన్టీఆర్ అభిమానులు ,టీడీపి నాయకులు ,క్రియాశీల కార్యకర్తలు ,ప్రజా ప్రతినిధులు, మహిళా కార్యకర్తలు, మహిళా నాయకులు ,అనుబంధ సంస్థలు, అందరూ కలిసి ఈ యొక్క జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని, అలాగే కోరుట్ల నియోజకవర్గ కేంద్రంలో పార్టీ జెండా ఎగరవేసి, అనంతరం కేక్ కట్ చేసి మెట్పల్లి పట్టణంలో హాస్పిటల్లో పండ్లు పంచడం, అలాగే ఎన్టీఆర్ విగ్రహానికి పూల దండలు పాలాభిషేకం, అనంతరం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో పండ్లు పంచుట, మల్లాపూర్ మండల కేంద్రంలో పండ్లు పంచుట, అనాధాశ్రమంలో పండ్లు పంచుట కార్యక్రమం జరుగును. ఇట్టి కార్యక్రమంలో ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు అందరూ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పాఠశాల సమయాల్లో మార్పు పై పునః పరిశీలించాలి

సూర్య జగిత్యాల



అధికారులు విడుదల చేసిన 2024-25 విద్యా సంవత్సర క్యాలెండర్ లో పాఠశాల సమయంలో మార్పుల పైన పునః పరిశీలించాలని సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి మహేష్ గౌడ్ సోమవారం పత్రిక ప్రకటన లో కోరారు. ప్రాథమిక పాఠశాలలో చదివేది చిన్నారులైనందున వారు ఉదయం తొందరగా నిద్ర లేవని కారణంగా, ప్రముఖ విద్య వేత్తలు సూచించిన విధంగా గత సంవత్సరం మాదిరిగా అన్ని తరగతుల విద్యార్థులకు ఉదయం 9.30 పాఠశాల ప్రారంభించేలా చూడాలని, అలాగే ఈ సంవత్సరం నుండి ప్రాథమిక పాఠశాల లో ఎఫ్ ఎల్ ఎన్ ను రద్దు చేసి ఉపాధ్యాయులు స్వేచ్ఛ పూరిత వాతావరణం లో బోధన నిర్వహించేలా చూడాలని, వెంటనే ప్రభుత్వం ఆ దిశగా పునఃపరిశీలించాలని కోరారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పర్యవేక్షిస్తున్న ప్రధానోపా ధ్యాయులకు, ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చెయ్యాలని,పాఠశాలలో వెంటనే స్కావెంజర్ల ను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాన సాగర్,జైశెట్టి విజయ్,బోగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మురికి కాలువలో పసికందు మృతదేహం

సూర్య మెట్పల్లి:-



మెట్పల్లి పట్టణ ప్రధాన మురికి కాలువలో ఓ పసికందు కొట్టుకు రావడం స్థానికులను దిగ్భ్రాంతికి గురి చేసింది. పట్టణంలోని అంబేద్కర్ స్టేడియం దగ్గర లో ప్రధాన మురికి కాలువలో పసికందు మృతదేహం లభ్యమయ్యింది.ఆ పసికందు మృతదేహాన్ని అవాంచిత గర్భంతోనే మురికి కాలువలో పడేసినట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ పసికందు ఆడపిల్లగా స్థానికులు గుర్తించడంతో మరింత కలకలం చోటు చేసుకుంది. ఆడపిల్ల పుడితే భారమని పురిటిలోనే చిదిమేశారా...? లేక అక్రమ సంబంధాల వల్ల కలిగిన సంతానంగా భావించి నాటు వైద్యుల చేత ఆ పసికందును చిదిమేశారా..? స్థానిక కాలువ ప్రధాన మురికి కాలువ కావడంతో ఎక్కడినుండైనా కొట్టుకువచ్చిందా....? లేక ఎవరైనా ఎక్కడినుండైనా తీసుకువచ్చి ఇక్కడ పడేసి పోయారా అనేది చర్చంశనీయమైది.



## ఫర్టిలైజర్ షాపులలో ఆకస్మిక తనిఖీలు

సూర్య ఇబ్రహీంపట్నం

మండల కేంద్రంలోని పలు ఫెర్టిలైజర్ షాప్ లలో సోమవారం మండల వ్యవసాయ అధికారి, పోలీసులు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. విత్తన బ్యాగులను పరిశీలించి నాణ్యమైన విత్తనాలనే రైతులకు విక్రయించాలని రసీదులు ఇవ్వాలని సూచించారు. కల్తీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దీపిక ఏఎస్ఐ జమీల్ ఏఈఓ నరేష్ పాల్గొన్నారు



## ఘనంగా మతారామాబాయి అంబేద్కర్ వర్ధంతి..

సూర్య మల్యాల

మతారామా బాయి అంబేద్కర్ 89 వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ సంఘనాయకులు ప్రజా ప్రతినిధులు మల్యాల మండల కేంద్రం బాక్స్ చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ అగంతపు రవళి వంశందర్ మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ మ్యా క లక్ష్మణ్ ముప్పారపు రవీందర్ శనిగారపు తిరుపతి ప్రశాంత్ పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం..

సూర్య మెట్పల్లి:-

మెట్పల్లి పట్టణంలోని శ్రీ శ్రీనివాస గురుకుల పాఠశాల 2003-2004 సంవత్సర విద్యార్థులు ఆత్మీయ, అపూర్వ సమ్మేళనాన్ని ఓ ఫంక్షన్ హాల్ నిర్వహించారు. ఈ సమ్మేళనంలో ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు. అలనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒకరి యోగక్షేమాలు ఒకరు తెలుసుకున్నారు. అనంతరం ఆడిపాడి, సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భూషణ్, రామ్మోహన్, జగదీశ్వర్, తిరుపతి, గంగాభవాని, ప్రసాద్, శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ బల్మూరి పై నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదు

**సూర్య, వీణవంక**

ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పై నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదని వీణవంక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల జమ్మికుంటలో జరిగిన పత్రిక సమావేశానికి ఎమ్మెల్సీ కి సంబంధం లేకున్నా కొందరు పనికట్టుకొని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీలో బల్మూరి వెంకట్ పై చిచ్చు పెడుతున్నారని ఆరోపించడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. గత ఉప ఎన్నికల సమయంలో పార్టీ ఆదేశిస్తే తూచా తప్పకుండా హుజురాబాద్ నియోజకవర్గం నుండి పోటీ చేయడం జరిగిందని, ఆ సందర్భంలో నియోజకవర్గంలోని ప్రతి మండలంలో పార్టీ ఎన్నికల ఇంచార్జులు సమావేశాలు నిర్వహించడం జరిగిందని, ఇందులో భాగంగా ప్రస్తుత మంత్రి దామోదర రాజానర్సింహా పరిశీలకుడిగా రావడం జరిగిందని, ఆ సమావేశంలో ప్రతిసారి ఎమ్మెల్యే అభ్యర్థిని మార్చడం వల్ల నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఈ స్థానాన్ని కోల్పోవడం జరుగుతుందని, కార్యకర్తల సమస్యలు పట్టించుకునే వారు ఉండటం లేదని, వారి దృష్టికి తీసుకెళ్తే అలాంటివి ఇప్పుడు పునరావృతం కావని, ఉప ఎన్నికల సమయంలో ఎవరైతే



పోటీలో ఉంటారో తర్వాత జరిగే సాధారణ ఎన్నికల్లో కూడా వారే పోటీ చేయడం జరుగుతుందని మాటివ్వడం జరిగిందని తెలిపారు. అప్పటి నుండి ఎమ్మెల్యే సాధారణ ఎన్నికల సమయం వరకు నియోజకవర్గంలోని గ్రామగ్రామాన తిరుగుతూ వివిధ కార్యక్రమాలకు వెళుతూ అతని స్తోమతకి మించి ఖర్చు పెడుతూ చనిపోయిన ప్రతి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారని తెలిపారు. ఇది ఇలా ఉంటే సీఎం రేవంత్ రెడ్డి కూడా అప్పటి పాదయాత్ర లో భాగంగా హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా లో జరిగిన సభలో కూడా ఈ సారి కూడా బల్మూరి వెంకట్ నే పోటీలో నిలుపుతున్నానని చెప్పారని, ఆ తర్వాత సాధారణ ఎన్నికల సమయానికి పార్టీ అధిష్టానం వెంకట్ ని పోటీ నుండి తప్పిస్తున్నారని వార్తలు వస్తున్నాయని తెలవడంతో, కార్యకర్తలు అడిగితే కూడా పార్టీ ఎలా ఆదేశిస్తే అలా చేయక తప్పదని, మనం తొందరపడి ఎలాంటి తప్పు చేయొద్దని తన దగ్గరికి వెళ్లిన వారికి చెప్పడం జరిగిందని తెలిపారు. అలాంటి వ్యక్తి మీద ఈరోజు ఇలాంటి నిరాధరమైన ఆరోపణలు చేయడం మీ విజ్ఞతకే వదిలేస్తున్నామని, ఒకవేళ మీరన్నట్లు చిచ్చు పెట్టి అలా చేయాలనుకుంటే సాధారణ అసెంబ్లీ ఎన్నికలకు ముందే చేసేవారు కానీ అలాంటి వ్యక్తిత్వం కాదని, పార్టీ విధేయుడు కావున అటువంటి ఆలోచన చేయరని అన్నారు. ఇప్పటికైనా ఇటువంటి నిరాధరమైన ఆరోపణలు చేయడం మానుకోవాలని కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఉద్యోగులను తొలగించాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణంలోని మాతా శిశు ఆసుపత్రిలో సుంకపాక మౌనిక ఓ పాజిటివ్ కాను బి నెగిటివ్ బ్లడ్ గ్రూపు రిపోర్ట్ ఇవ్వడం హ్యూమన్ రైట్స్ పక్షాన వ్యతిరేకిస్తున్నామని హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు సతీష్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక బ్లడ్ గ్రూపుకు మరో బ్లడ్ గ్రూప్ ఇవ్వడం పూర్తిగా వ్యతిరేకిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సులు గాని, ల్యాబ్ టెక్నీషియన్స్, డాక్టర్లు తదితర సిబ్బంది నిర్లక్ష్య వైఖరిని వెంటనే తగు చర్యలు చేపట్టాలని ఇలాంటి పునరావృతం కాకుండా చూడాలని హ్యూమన్ రైట్స్‌తరఫున డిఎంహెచ్ఓని అదేవిధంగా ఆఫీస్ సూపర్డెంట్ ని కోరుతున్నాము అని అన్నారుమహాకవి. గతంలో మద్యం తాగుతూ ఒక ల్యాబ్ టెక్నీషియన్ డ్యూటీ చేస్తూ సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టిన విషయం తెలిసిందే అది చర్యలు తీసుకోకముందే మరొకటి ల్యాబ్ టెక్నీషియన్ ఒక రిపోర్టుకు ఒక రిపోర్ట్ తప్పుడు రిపోర్ట్ ఇవ్వడం ప్రజలు తీవ్రంగా భయాందోళన చెందుతున్నారని ప్రభుత్వాసుత్రి పై పూర్తిగా నమ్మకం కోల్పోతున్నారని ఇలాంటి పునరావృతమైతే చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలియజేస్తూ నిర్లక్ష్యం వహిస్తున్నటువంటి ప్రభుత్వ ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## సమ్మిరెడ్డికి షోకాజ్ కాదు.... వెంటనే బహిష్కరించండి

**సూర్య, హుజురాబాద్**



కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీకి నష్టం చేస్తున్న తుమ్మేటి సమ్మిరెడ్డికి షోకాజు నోటీసు కాకుండా వెంటనే బహిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొలిపాక శంకర్ అన్నారు. సోమవారం హుజురాబాద్‌లో ఆయన మాట్లాడుతూ సమ్మిరెడ్డి ఈ నియోజకవర్గానికి సంబంధించిన వ్యక్తి కాదని, జమ్మికుంటలో స్థిరపడి ఉన్న స్థానికేతరు డని అన్నారు. ఆయన ఏ పార్టీలో ఉన్న ఆ పార్టీకి వెన్నుపోటు పొడిచే నాయకుడని అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం, ఇసుక దందా చేస్తూ కోట్లు గడించిన సమ్మిరెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలకు ఏనాడైనా సహాయం చేశాడని అన్నారు. ప్రణవ్ బాబు నాయకత్వంలో హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ముందుకు వెళుతుందని అన్నారు. పార్టీ అంతర్గత విషయాలు పత్రికలకు ఎక్కడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు.

## వ్యక్తిపై కేసు నమోదు

**సూర్య రుద్రంగి**

కానిస్టేబుల్ ను దుర్భాషలాడి, బెదిరించి విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు. ఎస్ఐ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా మెట్ పెల్లి మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన గుగులోత్ లక్ష్మణ్ అనే వ్యక్తి మరో వ్యక్తితో కలిసి రుద్రంగి శివారులో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తుండగా రుద్రంగి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న సూర్య ప్రకాష్ అనే బ్లూ కోల్ట్ కానిస్టేబుల్ అక్కడికి చేరుకొని బహిరంగంగా మద్యంసేవించడం నేరం అని వారికి తెలిపి ఫోటో తీసుండగా గుగులోత్ లక్ష్మణ్ కానిస్టేబుల్ నూ తిట్టి, బెదిరించి, కానిస్టేబుల్ విధులకు ఆటంకం కలిగించే విధంగా వ్యవహరించడంతో అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు.

## అయ్యప్ప గుడి అన్నదాన ట్రస్ట్‌కు విరాళం అందజేత

**సూర్య, చొప్పదండి**



చొప్పదండిలోని శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయ అన్నదాన ట్రస్టు ఏర్పాటు కు చొప్పదండి పట్టణానికి చెందిన పబ్బతి పద్మ- శ్రీనివాస్ కుటుంబ సభ్యులు 25,116 రూపాయల విరాళం ఆలయ కమిటీ అధ్యక్షులు బొడిగె వెంకటేష్ గౌడ్, కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ చొప్పదండి శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయ అన్నదాన ట్రస్ట్ ఏర్పాటుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావడం ఆనందదాయకమని అన్నారు. ఆలయం వార్షికోత్సవ కార్యక్రమంలో అన్నదాన ట్రస్ట్ కు విరాళాలు ఇస్తామని ప్రకటించిన వారిలో విరాళాలు అందిస్తున్నారని, తొందరలోనే అందరి వద్ద నుండి విరాళాలు సేకరించి ట్రస్ట్ ఖాతాలో జమ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అన్నదాన ట్రస్ట్ ఏర్పాటుకు సహకరిస్తున్న దాతలకు అయ్యప్ప కరుణ కటాక్షాలు ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు చేపూరి సత్యనారాయణ గౌడ్, బొడిగె వెంకటేష్ గౌడ్, శెట్టిపల్లి దామోదర్, బత్తిని ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## నా ఫోన్ ట్యాపింగ్ చేయడం వల్లనే నేను ఓడిపోయాను

**– కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింఘారావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నా ఓటమికి కారణం కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు... నా ఫోన్ ట్యాపింగ్ చేయడం వల్లనే నేను ఓడిపోయాను. ప్రజలు నన్ను ఆధారించినారు, నైతికంగా విజయం నాదేనని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింఘారావు అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ టాపింగ్ వ్యవహారానికి సంబంధించి మాజీ ఇంటెలిజెన్స్ ఐజి రాధాకిషన్ రావు ఇచ్చిన వాంగ్మూలంలో తన ఫోన్ ను టాపింగ్ చేయడం పట్ల స్పందిస్తూ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింఘారావు సోమవారం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నరసింగారావు మాట్లాడుతూఎన్నికల సమయంలో మేము మా పార్టీ కార్యకర్తలకు ఇచ్చిన సమాచారాన్ని తెలుసుకొని ఎక్కడికక్కడ అడ్డంకులు సృష్టించినారు. హరీష్ రావు కేటీఆర్ కేసీఆర్ నా ఫోన్ ట్యాపింగ్ కు బాధ్యులు వారిపై రాష్ట్ర ప్రభుత్వానికి డిఐజి కి ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఎన్నికల సమయంలో విపరీతంగా డబ్బులు పంచి ఓటర్లను ప్రభావితం చేశారు. నాపై పోటీ చేసిన డా.సంజయ్ కేసీఆర్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడు. అతను వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు తిరగబడతారనే కేసీఆర్ ఫామ్ హౌస్ లో దాక్కున్నాడు. కల్వకుంట్ల కుటుంబం ఈ రాష్ట్రాన్ని కొంపముంచింది. ఈ వ్యవహారంపై ప్రభుత్వాన్ని ఆశ్రయిస్తాం. ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడిన వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటుందని మాకు సంపూర్ణ విశ్వాసం ఉందనీ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, ఎస్. టి. సెల్ అధ్యక్షులు బాణోతు శ్రావణ్ నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు రామిడి రాజీ రెడ్డి, నూనె గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## కన్నుల పండువగా హనుమాన్ శోభయాత్ర

**సూర్య మానకొండూర్**

మానకొండూర్ మండలంలోని గంగిపల్లి గ్రామంలో మానకొండూరు సింగిల్ విండో డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాల అంజత్ రావు ఆధ్వర్యంలో హనుమాన్ దీక్ష స్వాములు హనుమాన్ శోభాయాత్ర ను వైభవంగా నిర్వహించారు. అంజనీ పుత్రుని ఆలయాలన్నీ సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయం నుండి గ్రామంలోని పురవీధుల మీదుగా శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. భక్తులు, హనుమాన్ స్వాములు రామాంజనేయ భజనలు, కీర్తనలు ఆలాపనతో పురవీధులు రామనామ స్మరణలతో మార్మోగాయి. మహిళలు పెద్ద ఎత్తున మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను, ఔన్నత్యాన్ని చాటేలా శోభాయాత్ర నిర్వహించడం సంతోషంగా ఉందని చెప్పారు. మన సంస్కృతి, సంప్రదాయాలను రాబోయే తరాలకు అందించే గొప్ప కర్తవ్యమే శోభాయాత్ర అని గురుస్వాములు తెలిపారు. ఈ వేడుకల్లో హనుమాన్ మాలధారులు గురుస్వామి ముక్కెర సతీష్, నాగిశెట్టి సంపత్,స్వాములు ముల్కల కరుణాకర్, సతీష్, జీనుక చిరంజీవి, కొంకటి వంశీ, మహేష్, సుమంత్,దేవేందర్, హరీష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు...

## ప్రభుత్వ ఆసుపత్రిలో అల్పహార పంపిణీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320 ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా చిట్టుమల్ల నాగరాణి భర్త కీర్తిశేషులు చిట్టుమల్ల రమేష్ బాబు జ్ఞాపకార్థం ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో 200 మందికి పైగా అవసరార్థులకు , అల్పహారపంపిణీ చేయడము జరిగినది. ఈ కార్యక్రమంలో చిట్టుమల్ల నాగారాణి కుటుంబ సభ్యులు లయన్ అజయ్ కుమార్ అధ్యక్షులు లయన్ శంకర్ ,లైన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన లయన్ రావికంటి కృష్ణ కిషోర్ ,లయన్ కొంజర్ల నవీన్ కుమార్,లయన్ అరికొంతం రవీందర్ రెడ్డి, లయన్ మల్లారెడ్డి,లయన్ బొడ్ల రవీందర్ పాల్గొన్నారు

## మీ పార్టీ గ్రూపులతో మాకేం పని

**సూర్య, హుజురాబాద్**



కాంగ్రెస్ పార్టీ అంటేనే గ్రూపు రాజకీయాలు అని అందరికీ తెలుసునని, మీ పార్టీ గ్రూపు రాజకీయాలపై మా ఎమ్మెల్యేని ఆడిపోసుకోవడం ఏమిటని ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు, టిఆర్ఎస్ నాయకులు కొలిపాక సమ్మయ్య అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ పార్టీకి చెందిన కార్యకర్తలను కంట్రోల్ చేసుకోలేని పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందని అన్నారు. మీ కార్యకర్తల గ్రూపులను కంట్రోల్ చేయలేని కాంగ్రెస్ పెద్దలు మా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై ఆరోపణలు చేయడం ఏమిటని అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై అర్థంలేని ఆరోపణలు చేస్తే సహించం అని ఆయన అన్నారు. హుజురాబా ద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో గ్రూపులతో గుడూపుటానీలు చేస్తూ వర్గాలుగా విడిపోయి నిత్యం వాదులాడుకునే కాంగెస్ పార్టీ నాయకులు వారి కార్యకర్తలను కంట్రోల్ పెట్టుకునే దమ్ములేక.. దమ్మున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై ఆరోపణలు ఎలా చేస్తారని అన్నారు. మా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి బహుమతులు ఇస్తేనే కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ బాద్యులను అప్రతిష్టపాలు చేస్తూ మాట్లాడుతున్నారని అనడం దారుణం అని అన్నారు. నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజాసమస్యలపై తన స్థాయిలో స్పందిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి ఇక్కడి కాంగ్రెస్ పార్టీలో సైతం అభిమానులున్నారని, అలాంటి ప్రజల మనిషిని బధనం చేయాలి అని చూస్తే ఆకాశం పై ఉమ్మేయడమే అవుతుందని అన్నారు. హుజురాబాద్ కాంగ్రెస్ లో ఎవరు ఢిల్లీ స్థాయో, ఎవరు గల్లీ స్థాయి లీడర్లో తెలియడం లేదని, మీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ లైనేమన్న దాటితే అది మీ పార్టీ నాయకత్వ లోపమని, అంతేకాని మీ చేతకాని తనాన్ని బహుమతులిచ్చి మాట్లాడిస్తున్నాడని కౌశిక్ రెడ్డి మీద తోసేసి చేతులు దులుపుకుంటాం అంటే నమ్మే పరిస్థితిలో ఇక్కడ ఎవరు లేరని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో గ్రూపులుంటే దానిని ఆ పార్టీ నాయకులు సరిదిద్దుకోవాలి కానీ ఇతరులపై విమర్శలు చేస్తే సహించమని అన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన జడ్పీ చైర్మన్

**సూర్య, సెంటినరీ కాలనీ**

పెద్దపల్లి జిల్లాలోని పలు మృతుల కుటుంబాలను జెడ్పి చైర్మన్ పుట్ట మధు పరామర్శించారు. గోదావరిఖని లోని గౌతమి నగర్ లో నివాసం ఉంటున్న మాదారపు వెంకటేశ్వరరావు తల్లి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రామగిరి మండలం ఆదివారంపేట గ్రామంలో ఎలువాక రామక్క ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. పెద్దపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో వెంకట్రావుపల్లి మాజీ ఎంపీటీసీ బత్తిని స్వరూప ముత్యం రాజయ్య గౌడ్ ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ పరామర్శించారు.



ప్రతి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్న సిరిసిల్ల

మంగళవారం 28 మే 2024 7


# ప్రారంభమైన అర్బన్ బ్యాంక్ ఎన్నికల నామినేషన్ల పర్వం

### -తొలిరోజు దాఖలైన 19 నామినేషన్లు

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంక్ పాలకవర్గ ఎన్నికలకు నామినేషన్ల పర్వం సోమవారం ప్రారంభమైంది. సిరిసిల్ల పట్టణంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే అర్బన్ బ్యాంక్ పాలకవర్గ ఎన్నికల్లో పోటీ చేసేందుకు భారీగా ఆశావాహులు ముందుకు వస్తున్నారు. సోమవారం తొలి రోజు మొత్తం 19 నామినేషన్లు దాఖలు అయ్యాయి. 2,4,7,8, డివిజన్లో ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాకపోగా మిగిలిన డివిజన్లో తొలిరోజు నామినేషన్లు దాఖలు అయ్యాయి. తొమ్మిదవ డివిజన్ లో అత్యధికంగా ఆరు మంది అభ్యర్థులు తొలి రోజు నామినేషన్లు దాఖలు చేశారు. ఈనెల 27, 28, 29 తేదీలలో మూడు రోజులపాటు బ్యాంకు పాలకవర్గ ఎన్నికలకు నామినేషన్లు స్వీకరించనున్నారు. దీంతో 27, 28 తేదీలలో భారీగా నామినేషన్లు దాఖలయ్యే అవకాశం ఉంది. పట్టణంలో అర్బన్ బ్యాంకు డైరెక్టర్లుగా, చైర్మన్ గా ఉన్నవారికి ప్రత్యేక గుర్తింపు లభించడంతో ఈసారి పెద్ద సంఖ్యలో ఆశావాహులు పాలకవర్గ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ముందుకు వస్తున్నారు. మరో వైపు బ్యాంకు పాలకవర్గ ఎన్నికలు పార్టీ గుర్తులకు అతీతంగా జరిగేవి అయినప్పటికీ తమ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకునేందుకు మూడు ప్రధాన పార్టీలు కసరత్తు ప్రారంభించాయి. బిజెపి ఆధ్వర్యంలో ఇప్పటికే ఒక ప్యానల్ ఏర్పాటు చేసి అభ్యర్థులను పోటీలో నిలుపుతున్నట్లు వార్తలు వస్తుండగా, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కూడా అదే బాటలో పయనించనున్నాయి.

## విత్తనం కొనుగోలుపై రైతులకు అవగాహన

**- వ్యవసాయ అధికారి : అనూష**

**సూర్య, వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం గ్రామంలో విత్తన కొనుగోలు విషయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అంశంపై సోమవారం రైతులతో రుద్రవరం గ్రామపంచాయతీ వద్ద వ్యయసాయ అధికారి అనూష సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో తాజా మాజీ సర్పంచ్ ఊరడి రాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి దిలీప్ రెడ్డి,వంకాయల లక్ష్మి రాజం, మాజీ ఎంపీటీసీ వంకాయల భూమయ్య, మెడికల్ రాజిరెడ్డి, కత్తి కనుకయ్య,అతికం కనుకయ్య,బొంగొని మల్లయ్య, గుండెల్లి హన్మాండ్లు, నర్సయ్య, సంతపురి మహేందర్ రెడ్డి, కూస బాల్ రెడ్డి, తాడెం నర్సయ్య,కూస రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భూ వివాదంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

**- తిరుపతి తలకు బలమైన గాయం**

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలంలోని గొల్లపల్లి గ్రామంలో భూ వివాదం చోటుచేసుకుంది, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బుజ్జ తిరుపతి సిర్రం శ్రీనివాస్ ల మధ్య గత మూడు సంవత్సరాల నుండి గొడవలు జరుగుతున్నాయని తిరుపతి శ్రీనివాస్ ల మధ్యగల తోవ వివాదనికి దారి తీసింది, శ్రీనివాస్ కు తోవ్వ లేకపోవడంతో ట్రాక్టర్ తో పక్కన ఉన్న స్థలాన్ని చదును చేస్తుండగా బొజ్జ తిరుపతి అక్కడికి వెళ్లి అడ్డుకోగా ఇరువర్గాల మధ్య గొడవలు జరిగాయి ఇందులో ఒక వర్గానికి చెందిన తిరుపతి అనే వ్యక్తికి తలకు గాయం అయినట్లు స్థానికులు తెలిపారు ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి బోజ్జ తిరుపతిని హాస్పిటల్కి పంపినట్లు సమాచారం ఈ విషయంపై సీఐ వెంకటేశ్వర్లును వివరణ కోరగా పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు అయన తెలిపారు.

## ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపక బృందం సోమవారం రోజున మండలంలోని నర్సింగాపూర్ మల్యాల గ్రామాలలో కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశం కొరకు పల్లెబాట కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకుడు కృష్ణాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని ఉచిత విద్యతోపాటు ఉచిత పాఠ్య పుస్తకాలు ప్రభుత్వం అందిస్తుందని విద్యార్థులు కళాశాలను సద్వినియోగం చేసుకోవాలని అనుభవ జ్ఞులు అయిన అర్హత కలిగిన అధ్యాపకులచే విద్యా బోధన జరుగుతుందని విద్యార్థుల భవిష్యత్తు కొరకు ప్రభుత్వ కళాశాలలోనే తమ విద్యార్థులను చదివించాలని ఆయా గ్రామాలలో ఇంటింట ప్రచారం నిర్వహిస్తూ అన్నారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రమేషు సంజీవయ్య సుమన్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## కానిస్టేబుల్ శ్రీనివాస్‌ను అభినందించిన జిల్లా ఎస్పీ

**- ప్రశంసా పత్రం అందజేత**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



గుండెపోటుతో కుప్పకూలిన మహిళకు సకాలంలో సిపిఆర్ చేసి ప్రాణాన్ని కాపాడిన ఏఆర్ కానిస్టేబుల్ శ్రీనివాస్‌ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సోమవారం అభినందించి ప్రశంసా పత్రం అందజేశారు. సిరిసిల్ల పట్టణం గాంధీ నగర్ కు చెందిన చిలగాని అనూహ్య అనే మహిళ తండ్రి శంకర్ మరణ వార్త విని గుండె పోటుకు గురై కుప్పకూలగా శ్రీనివాస్ సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడిన విషయం తెలిసిందే. చాకచక్యంగా వ్యవహరించి సకాలంలో స్పందించిన శ్రీనివాస్ ను సోమవారం జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అధికారులు, సిబ్బంది సిపిఆర్ చికిత్స, బేసిక్ లైఫ్ సపోర్ట్ సిస్టంపై అవగాహన కలిగి ఉండడం అత్యంత అవసరమని అన్నారు. ఇప్పటికే జిల్లాలోని సిబ్బందికి , అధికారులకు , గ్రామస్థాయిలో రోడ్ సేఫ్టీ, విలేజ్ కమిటీలు ఏర్పాటు చేసి సిపిఆర్ ప్రథమ చికిత్స పై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. తక్షణ సౌకర్యాలు, సహాయం లేకపోవడం వల్ల గుండెపోటు, వివిధ ప్రమాదాల వల్ల ప్రజలు మరణిస్తున్నారన్న ఎస్పీ, అత్యవసర సమయాల్లో శిక్షణ పొందిన పోలీసు అధికారులు , సిబ్బంది , సామాన్య ప్రజలు కూడా ఒక ప్రాణాన్ని రక్షించడంలో సహాయ పడగలరని వెల్లడించారు.

## ప్రతి కార్మికునికి ప్రావిడెంట్ ఫండ్ స్కీం శ్రీరామరక్ష

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రతి కార్మికుడు ప్రావిడెంట్ ఫండ్ స్కీం లో చేరాలని తద్వారా ఆ కుటుంబానికి పిఎఫ్ శ్రీరామరక్షగా ఉంటుందని పిఎఫ్ రీజినల్ కమిషనర్ తానయ్య అన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపరల్ పార్కులో గల గ్రీన్ నీడిల్ కంపెనీలో ప్రావిడెంట్ ఫండ్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. సుమారు 500 మంది మహిళా కార్మికులు ఉన్న ఈ అపరల్ పార్కులో ప్రావిడెంట్ ఫండ్, ఇన్సూరెన్స్ పెన్షన్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రావిడెంట్ ఫండ్ రీజినల్ కమిషనర్ తానయ్య హాజరై మాట్లాడుతూ ప్రతి కార్మికుడు పీఎఫ్ లో చేరాలని తద్వారా భవిష్యత్తులో పెన్షన్ తో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కలుగుతుందని తెలిపారు. 10 ఏండ్లు చేసిన వారికి 58 ఎండ్లకు పెన్షన్ ఇవ్వబడుతుందన్నారు. 2 లక్షల నుండి 7 లక్షల వరకు ఇన్స్యూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కార్మికుడు కేవైసీని అప్డేట్ చేసుకోవాలని అలాగే అన్నీ పత్రాలు సరిగ్గా ఉంటే తొందరగా ఇన్సూరెన్స్ క్లేమ్ అవుతుందని అన్నారు.

## ఉద్యోగులు సమయ పాలన పాటించాలి

**- రాజన్న ఆలయ ఈఓ : రామకృష్ణ**

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ రాజన్న ఆలయ ఈఓ రామకృష్ణ సోమవారం ఉదయం ప్రధాన ఆలయ కళ్యాణకట్ట,విచారణ కార్యాలయం, లక్ష్మీగణపతి కాంప్లెక్స్ ,నందీశ్వర కాంప్లెక్స్,గోశాల, కేదారేశ్వర ఆలయం, మహాలక్ష్మీ ఆలయంలో తనిఖీలు చేపట్టి ఉద్యోగులు విధులలో నిర్లక్ష్యం వహించరాదని, విధిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. వీరి వెంటవారి వెంట నాగుల మహేష్,ఎడ్ల శివ,సాయి, లక్ష్మణ్ ఉన్నారు.

## రాజన్న భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**- ఆలయ ఈఓ : రామకృష్ణ**

**03 సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని సోమవారం సందర్భంగా రాజన్నను దర్శించుకొనేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. ఈ నేపథ్యంలో ఆలయ ఈఓ రామకృష్ణ సుమారు 5 వేల మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.

## ఆర్మీ ఛాయవాల నూతన కేఫ్‌ను ప్రారంభించిన..

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం..**

**సూర్య బోయినపల్లి**



గంగాధర మండలం మధుంనగర్ చౌరస్తాలో సయ్యద్ హైదర్ కు చెందిన ఆర్మీ ఛాయవాల నూతన కేఫ్ ను ప్రారంభించిన చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షు రాలు తోట సంధ్య కరుణాకర్, రోమాల రమేష్, వంగాల పరంధాములు, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, రేండ్ల శ్రీనివాస్, కరీం తదితరులు ఉన్నారు.

## కళాకారుల సేవలో....యెల్ల పోశెట్టి

**- కళాతపస్వి యెల్ల పోశెట్టి జీవిత చరిత్ర యూట్యూబ్ ద్వారా విడుదల**

**సూర్య, వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో సాంస్కృతిక చిత్రాల వీక్షకుల యూట్యూబ్ ద్వారా ప్రముఖ జానపద కళాకారుడు యెల్ల పోశెట్టి జీవిత చరిత్ర ను విడుదల చేయడం జరిగింది. యెల్ల పోశెట్టి గత 35 సంవత్సరాల కళారంగ సేవ జీవిత ప్రయాణ విశేషాలు ఎన్నెన్నో ఎన్నెన్నో......అందులో సాధ్యమైనవి కొన్ని ముందుకు తీసుకురావడం జరిగింది. ఆయన కళాకారులు ఎందరినో చైతన్యపరిచారు. ఈ సందర్భంగా కళాతపస్వియెల్ల పోశెట్టి మాట్లాడుతూ అభినందన యూట్యూబ్ ద్వారా దర్శక నిర్మాత నాదమునుల రామారావు, యూట్యూబ్ సభ్యులందరికీ హృదయపూర్వక కళాభివందనములు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## రాజన్న సేవలో ములుగు జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

**సూర్య,వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని సోమవారం ములుగు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డాక్టర్ పి. శ్రీజ కుటుంబ సమేతంగా దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపం లో ఆలయ అర్చకులు స్వామివారి శేషవస్త్రం,లడ్డు ప్రసాదం అందజేసి వేదోక్త ఆశీర్వచనం చేశారు.

# జాగ్రత్తగా ఓట్ల లెక్కింపు నిర్వహించాలి..

- ఎన్నికల ప్రక్రియలో ఇది చాలా కీలకం..
- చిన్న పొరపాటు కూడా జరగొద్దు..
- కౌంటింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లకు అనుమతి లేదు..
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు..
- ఏజెంట్లతో మర్యాదగా ఉండాలి..
- నిబంధనలు కచ్చితంగా పాటించాలి..
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కౌంటింగ్ సూపర్వైజర్స్, కౌంటింగ్ అసిస్టెంట్స్ కు శిక్షణ కార్యక్రమం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి హాజరు.. వచ్చే నెల నాలుగో తేదీన కరీంనగర్ పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపును జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. దీనికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల ప్రక్రియలో కౌంటింగ్ అనేది చాలా కీలకమైందని పేర్కొన్నారు. ఇందులో చిన్న చిన్న తప్పిదాలు జరగకుండా పకడ్బందీ గా వ్యవహరించాలని, లేకపోతే ఇబ్బందులు ఎదురవుతాయని సూచించారు. పక్కాగా ఓట్లను లెక్కించాలని పేర్కొన్నారు. అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని, ఏదైనా సమస్య వస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సిబ్బంది ఉదయం 7 గంటల వరకే కౌంటింగ్ హాల్ కు చేరుకోవాలని, సమయపాలన పాటించాలని తెలిపారు. ఈవీఎంలను సరిగా ఉన్నాయో లేదో చెక్ చేసుకోవాలని, కౌంటింగ్ హాల్లో టేబుల్ల వారీగా ఈవీఎంలను సరిచూసుకోవాలని పేర్కొన్నారు. ఏజెంట్లతో సిబ్బంది మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తయ్యే వరకు కౌంటింగ్ హాల్ నుంచి ఎవరు బయటకు వెళ్ళరాదని పేర్కొన్నారు. సెల్ఫోన్లకు అనుమతి లేదని, నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధన లను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈడీసీ, పోస్టల్ బ్యాలెట్, ఈవీఎంల ఓట్ల లెక్కింపు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ప్రతి టేబుల్ వద్ద ఓట్ల లెక్కింపు జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. కౌంటింగ్ జరిగే రోజున సిబ్బంది సమయ పాలన పాటించాలని, లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాధ్యతా యుతం గా విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు పై మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీఓ కే మహేశ్వర్, తహసీల్దార్లు, పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ ను కలిసిన జడ్జీలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని సోమవారం తన చాంబర్లో ఉమ్మడి జిల్లాలోని పలువురు జడ్జిలు మర్యాదపూర్వకంగా కలిశారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని 9 మంది జడ్జిలు విధుల్లో భాగంగా శిక్షణ తీసుకుంటు న్నారు. సోమవారం కలెక్టరేట్ కు వచ్చిన జడ్జిలు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని మర్యాదపూర్వకంగా కలిశారు. పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శిక్షణకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**ఈవీఎం గోదాము పరిశీలన**

కరీంనగర్ కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి పరిశీలించారు. కౌంటింగ్ పూర్తయిన తర్వాత ఈవీఎంలను భద్రపరిచేందుకు గోదాంలో గదులను పర్యవేక్షించారు. అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. ఈవీఎంలను భద్రపరిచేందుకు అనుకూలంగా ఉన్న గదులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవీఎంల నోడల్ ఆఫీసర్ కిరణ్ ప్రకాష్, కలెక్టరేట్ ఏవో సుధాకర్, సూపరింటెండెంట్ శ్రీవాణి, తదితరులు పాల్గొన్నారు.




## సూర్య కథనానికి స్పందన

### - ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారిపై కేసులు నమోదు

**సూర్య, వీణవంక**

ఆదివారం “ ఆగని ఇసుక అక్రమ రవాణా “ అనే శీర్షికన సూర్య దిన పత్రిక లో వార్త ప్రచురితం అయింది. దీనిపై స్పందించిన అధికారులు సోమవారం చర్యలు చేపట్టి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్ల పై కేసులు నమోదు చేయడం జరిగింది. వివరాల ప్రకారం వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన ట్రాక్టర్ అలాగే పోతిరెడ్డిపల్లి గ్రామంలో ట్రాక్టర్ ఇసుక లోడుతో ఓనర్, డ్రైవర్ పైడిపల్లి శ్రీనివాస్ అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను రవాణా చేస్తున్నాడు. కాగా వారిని ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ తో పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తిరుపతి తెలిపారు.

సూర్య ఎఫెక్ట్



## నల్ల పోచమ్మ బోనాల మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆది

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ లో గల నల్ల పోచమ్మ బోనాల మహోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.సందర్భంగా ఆది శ్రీనివాస్ అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్,పట్టణ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్,నాగిరెడ్డి,ఎగోళం శ్రీనివాస్,మల్లేశం,రాజు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత అరుదైన క్యాన్సర్, ప్లాస్టిక్ సర్జరీ ఆపరేషను కెల్విన్ హాస్పిటల్ లో విజయవంతం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జగిత్యాల జిల్లాకి చెందిన పేషెంట్ తొడ భాగంలో నరాలకు సంబంధించిన గడ్డతో బాధ పడుతుండగా కెల్విన్ హాస్పిటల్ లో డా.అశోక్ రెడ్డి ప్లాస్టిక్ సర్జన్ ని కలవడం జరిగింది..స్కానింగ్ చేయగా ఆ గడ్డ తొడ భాగం నుండి నరాల ద్వారా తొంతి ఎముక నుండి కడుపు లోనికి చొచ్చుకు పోతున్నట్టు గుర్తించారు.ఇలాంటి కేసులు ప్రపంచ వ్యాప్తంగా పది కన్నా తక్కువగా నమోదు కావడం గమనర్హం. డా.దొంతుల ప్రశాంత్ క్యాన్సర్ సర్జన్, డా.అశోక్ రెడ్డి ప్లాస్టిక్ సర్జన్, డా.త్రివిక్రమ్ మత్తు వైద్యులు కలిసి 7 గంటలు లో సర్జరీ పూర్తి చేశారు.డా.సురేష్ కుమార్ చింత క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ ఆధ్వర్యంలో పేషెంట్ పూర్తీగా రికవరి అయి డిశ్చార్జ్ ఆయనట్టు కెల్విన్ హాస్పిటల్ యాజమాన్యం తెలిపారు .తనకి ఇంత అరుదైన సర్జరీ తక్కువ ఖర్చులో మన కరీంనగర్ లో జరగడం పట్ల పేషెంట్ హర్షా భావం వ్యక్తం చేశారు.



## నాట్య మయూరి అవార్డు విజేతలకు కలెక్టర్ ప్రశంసలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జాతీయ స్థాయి నృత్య పోటీలలో పాల్గొని నాట్య మయూరి అవార్డులు గెలుచుకున్న పలువురు విద్యార్థులను జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అభినందించారు. సోమవారం కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా లో జరిగిన కళానిలయం 24 నృత్య పోటీలలో జగిత్యాల పట్టణ శ్రీ మేదిని లలిత కళ క్షేత్రం గురువులు భుజంగరావు, నాట్య సామ్రాట్ బొమ్మిడి నరేష్ కుమార్ విద్యార్థినిలు పోటీలో పాల్గొని నాట్య మయూరి అవార్డు గెలుచుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష చిన్నారి విద్యార్థినిలు జంగిలి ప్రవిష్ణ, బూసి చంద్రహాసిని, నక్షత్ర, చెట్టే భవ్య శ్రీ, కీర్తన ,అక్షర ,హన్సిక, సెజల్ శాన్వి, నిత్యశ్రీ ,హరిణి ,శ్రీకృతి ,విరానిక లను అభినందించారు.

## అక్రమ భూఆక్రమణదారుడైన గుర్రం రాజిరెడ్డి పై సస్పెక్ట్ షీట్ తెరిచిన కరీంనగర్ రూరల్ ఏసిపి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లికి చెందిన గుర్రం రాజిరెడ్డి అక్రమంగా భూ ఆక్రమణలకు పాల్పడి పలు కేసుల్లో నిందితుడిగా వుండడమేగాక , వివిధ నేరాల్లో సైతం చురుకుగా ఉంటున్నాడని శాంతి భద్రతల దృష్ట్యా అతనిపై చట్టపరంగా సస్పెక్ట్ షీట్ తెరిచే అవసరమున్నదని కొత్తపల్లి ఎస్సై సాంబమూర్తి అభ్యర్థన మేరకు కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఏ ప్రదీప్ కుమార్ సిఫారసు చేయగా కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ నిందితుడు గుర్రం రాజిరెడ్డి పై సస్పెక్ట్ షీట్ తెరిచారు. అట్టి ఉత్తర్వులు సోమవారం నాడు వెలువడ్డాయి. ఇట్టి నేరస్థుడైన గుర్రం రాజిరెడ్డి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు కదలికలను గమనించాలని కొత్తపల్లి ఎస్సైని, రూరల్ ఏసీపీ ఆదేశించారు.

# కార్మికులకు మంచి వాతావరణం కల్పించాల్సిన బాధ్యత సింగరేణి సంస్థదే

**-కనీసం మంచినీళ్లుఅందించకపోవడం దురదృష్టకరమమే**
**-ఫిల్టర్ బెడ్ ను బాగు చేయించి శుభ్రమైన నీరును అందించాలి**
**-జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



దేశానికి వెలుగులుఇచ్చే సింగరేణి కార్మికులకు మంచి వాతావరణం కల్పించాల్సిన బాధ్యత సింగరేణి సంస్థదేనని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. సోమవారం ఆర్జీ-3 పరిధిలోని రామగిరి మండలం సెంటనరీకాలనీలోని గోదావరి రక్షిత మంచినీటి సరఫరా ఫిల్టర్ బెడ్ ను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రతి మనిషి మంచిగా జీవించే హక్కును రాజ్యాంగం కల్పించిందని, అందులో నీళ్లు, గాలి, మంచి వాతావరణం కల్పించే బాధ్యతను కూడాపొందుపర్చుకున్నట్లు ఆయన తెలిపారు.అయితే సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మికులు తమ రక్తాన్ని ధార పోసి బొగ్గును వెలికి తీసి దేశానికి వెలుగులు అందిస్తున్నారని, సింగరేణి సంస్థలకు వేల కోట్ల ఆదాయం సమకూర్చుతున్నారని ఆయన తెలిపారు. ఇన్ని కష్టాలు పడుతున్న సింగరేణి కార్మికులకు కనీసం మంచినీళ్లను సంస్థ అందించకపోవడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సెంటనరీ కాలనీ ఒక పెద్ద కార్మికక్షేత్రమని,ఇక్కడ ఓసీ 2, ఓ సి పి-1,ఏఎల్‌పీ గనుల్లో పనిచేసే కార్మికులు ఎక్కువగా ఉంటారని అన్నారు. అయితే రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులను సింగరేణి సంస్థ గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. వేల కోట్లు లాభాలుగడిస్తున్న సంస్థ లాభాల వైపే చూస్తుంది కానీ అందుకు కారణమైన కార్మికుల కష్టాలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. కార్మిక కుటుంబాలకు మంచినీళ్లు అందిస్తున్నామని సంస్థ చెప్తోందని,కానీ ఇక్కడి ఫిల్టర్ బెడ్‌ను పరిశీలిస్తే కార్మిక కుటుంబాలకు బురదతో కూడి మడుగునీళ్లు అందిస్తున్నట్లు కనబడుతోందని ఆయన తెలిపారు. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన నిలబడిపోరాటం చేస్తామని, ఈ విషయం తమ దృష్టికి వచ్చిన వెంటనే ఇక్కడకు వచ్చి ఫిల్టర్ బెడ్ పరిశీలించామని తెలిపారు.సింగరేణి ఆర్జీ 3 జీఎంతో పాటు అధికారులు హుటాహుటీన ఇక్కడకు వచ్చి ఫిల్టర్ బెడ్‌ను సందర్శించాలన్నారు. సింగరేణి సీ అండ్ ఎండి, డైరెక్టర్ పా తక్షణమే స్పందించి ఫిల్టర్ బెడ్‌ను బాగు చేయించి కార్మికులకు మంచినీళ్లు అందించి కార్మికుల కష్టాలు తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట మేదరబోయిన కుమార్ యాదవ్, పూదరి సత్యనారాయణ గౌడ్, దేవ శ్రీనివాస్, అల్లం తిరుపతి, సైండ్ల సత్యనారాయణ, కాపర బోయిన భాస్కర్, ఎంపీటీసీ ధర్మల రాజసంపత్, దామెర శ్రీనివాస్, అసం తిరుపతి, కొండవెన ప్రభాకర్, అశోక్, కొండవెన సుధాకర్, తదితరులున్నారు.

## క్రీడలతో చిన్నారులకు
# మానసిక ఉల్లాసం

**-జీఎంలు నరేంద్ర, కొప్పుల**

**సూర్య, సెంటినరీ కాలనీ**



క్రీడలతో చిన్నారులకు మాన సిక ఉల్లాసం పెరుగుతుం దని ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు, ఏపిఏ జిఎం కొప్పుల వెంకటేశ్వర్లు అన్నా రు. సెంటినరీ కాలనీ లోని రాణీ రుద్రమా దేవి స్టేడి యంలో గత 25 రోజులుగా ఆర్జీ-3 ఏపిఏ. ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగుల పిల్లలకు నిర్వహించబడుతున్న ఉచిత వేసవి శిక్షణ శిబిర ముగింపు కార్యక్రమానికి ఆర్జీ-3 డివిజన్ జిఎం నరేంద్ర సుధాకరరావు, ఏపిఏ జిఎం కొప్పుల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ శిబిరంలో శిక్షణ పొందిన క్రీడాకారులకు, ఔత్సాహిక క్రీడాకారులందరికి క్రీడా దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా జిఎంలు మాట్లాడుతూ ఈ వేసవి శిక్షణ శిబిరములో సెలవులలో బాల, బాలికలకు 25 రోజుల పాటు క్రీడా అంశాల మీద శిక్షణ శిభిరం నిర్వహించడం ద్వారా వారిలో మానసిక పరిపక్వతకు ఎదుగుదలకు, జీవితంలో సాదించాలనే తపన పట్టుదల పెరగడమే కాకుండా వివిధ క్రీడాంశాలలో ఆసక్తి కనబర్చి ప్రతి ఒక్కరిలో గెలుపొందలనే ఆకాంక్ష ,పోటీతత్వం, తపన క్రమశిక్షణ అలవర్చుతుందని తెలిపారు. గతంలో వేసవి సెలవులలో వివిధ ఊర్లకు, గ్రామాలకు వెళ్లడం అక్కడ కొత్త కొత్త విషయాలు తెలుసుకోవడం సరదాగా గడపడం జరిగేదని కాని నేటి సమాజంలో ఇప్పుడున్న వాతావరణంలో సెల్ ఫోన్, టీవీలు చూడటం వలన పిల్లలలో క్రీడలపై ఆసక్తి తగ్గి మానసికంగా తమ విలువైన జీవితాన్ని ఎంతో కోల్పోతున్నారని కావున ఎదిగే పిల్లలు తమ సమయం కొంత క్రీడలపై ఆసక్తి కనబరచడం వలన అవి మన భావి భారత జీవితానికి బాటలు వేయటకు ఎంతో దోహదపడగలవని తెలిపారు. ఈ వేసవి శిక్షణ శిబిరంలో ఫుట్ బాల్, వాలీ బాల్, హాకీ, విలువిద్య (ఆర్చరీ) తదితర క్రీడాంశాలములలో శిక్షకుల చేత 85 మందికి శిక్షణ ఇప్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం లు గుంజపడుగు రఘుపతి, బి.సత్యనారాయణ, ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు, ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ జీ. శ్రీనివాస్, ప్రాజెక్ట్ అధికారి కె.రాజేందర్,పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, గౌరవ కార్యదర్శి వి.సునీల్ ప్రసాద్, సీనియర్ క్రీడా కారులు కే.వెంకట నరసింహా రెడ్డి, జువ్వాజి అంజి, శిక్షకులు ముఖేష్ కుమార్, అగ్గి నాగరాజు,రవి, సత్య నారాయణ, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్.సి. రెడ్డి లతో పాటు ఇతర విభాగాల అధిపతులు,అధికారులు, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## వొడితల ప్రణవ్‌ను విమర్శచడం తగదు

**సూర్య, వీణవంక**



హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు పై ఉద్దేశపూర్వకంగా చేసిన విమర్శలు, కక్షపూరితంగా చేసిన అసందర్భ ఆరోపణలు తగదని పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్గతంగా చర్చించుకోవలసిన పార్టీ విషయాలను బహిరంగంగా పత్రికా విలేకరుల సమావేశాలు ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టకు భంగం కలిగేలా ప్రవర్తించిన కాంగ్రెస్ నాయకులు కసుబోజుల వెంకన్న, వొళ్ళాల శ్రీనివాస్, ఎండి. సలీం, ఎండి. ఇమ్రాన్, ఎండి సలీం పాషా, వాసాల రామస్వామి పై చర్యలు తీసుకున్నట్లు, అలాగే వీరిలో కొంతమంది పలుమార్లు కాంగ్రెస్ పార్టీ నుండి ఇతర పార్టీలోకి వలస వెళ్లడం తిరిగి రావడం బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు, ఆ పార్టీలకు చెందిన వ్యక్తులకు అనుకూలంగా వ్యవహరించడం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకత్వంపై సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేయడాన్ని జిల్లా కాంగ్రెస్ తీవ్రంగా పరిగణించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీ విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వీరిపై పీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జి. చెన్నారెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో పాటు వారి ఆదేశానుసారం ఈ విధమైన చర్యలకు ఇక ముందు ఎవరూ సాహసించకుండా చేపట్టే కార్యాచరణలో భాగంగా నాయకులను కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించినట్లు తెలిపారు. అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయకుడని తనకు తానే ప్రచారం చేసుకుంటున్న జమ్మికుంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి వ్యవహరించిన తీరును పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు వారిపై వచ్చిన ఫిర్యాదుల మేరకు వారికి కాంగ్రెస్ పార్టీ పక్షాన షోకాజ్ నోటీసు అందజేస్తూ వారికి ఈ నోటీసు అందిన నాటి నుండి వారం రోజుల లోపల వారిపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి. సాహెబ్ హుస్సేన్, గంగాడి రాజిరెడ్డి, చదువు జైపాల్ రెడ్డి, ఈడునూరి పైడి కుమార్, కర్ర తిరుపతి రెడ్డి, నల్ల కొండల్ రెడ్డి, కుర్మిల తిరుపతయ్య, మ్యాక వీరయ్య, ఓద్దపల్లి కొమురయ్య, పత్తి సమ్మి రెడ్డి, చొక్కారావు, పర్లపల్లి ప్రసాద్, వావినిలా సత్యనారాయణ, మోహన్ రెడ్డి, ఉయ్యాల చంద్రమౌళి, నారాయణ, జున్నుతుల కోమల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి. సీ ఐ లక్ష్మి నారాయణ

**సూర్య మెట్‌పల్లి**



ఖరీఫ్ సీజన్ లో పంటలు వేయడానికి సిద్ధం అవుతున్న రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని. ఎస్సై చిరం జీవి విత్తనాల దుకాణ యజమా నులకు సూచించారు. సోమవారం మండల వ్యవసాయాధికారి సాహిత్ అలీ తో కలసి విత్తన దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. నకిలీ విత్తనాలు విక్రయించి రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు విక్రయించిన ప్రతి కంపెనీ పేరు రిజిస్టర్ లో నమోదు చేసి రైతుకు రిసిప్ట్ ఇవ్వాలన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తోనే కాంట్రాక్టు కార్మికులకు న్యాయం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కాంగ్రెస్ పార్టీ తోనే సింగరేణి సంస్థలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు న్యాయం జరుగుతుందని తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ అన్నారు. ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ లోని బెల్ట్ సెక్షన్ లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థలో అన్ని విభాగాల కార్మికులను ఏకం చేసి సదస్సు ఏర్పాటు చేస్తామని, 150 మంది కార్మికులు తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం చేసే పోరాటంలో భాగస్వాములు కావడానికి ముందడుగు వేశారన్నారు. రానున్న రోజుల్లో సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఏదైతే సమస్య ఉందో జీతాల పెరుగుదల కోసం పార్టీ ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్, కోల్ బెల్ట్ ప్రాంతంలో ఉన్న ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వినోద్ అందరిని కలిసి రిప్రెజెంటేషన్ చేయడం జరుగుతుందని, త్వరలోనే సింగరేణిని కాంట్రాక్టు కార్మికుల సదస్సు ఏర్పాటు చేసుకొని ఎమ్మెల్యేల సహకారంతో ముందుకు పోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భూమయ్య, నవీన్, అధిక సంఖ్యలో కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

## బీసీజీ టికాపై శిక్షణ

**సూర్య-గోదావరిఖని:**



పెద్దపల్లి జిల్లాలోని పెద్దలకు బాసిల్ కాల్మెట్-గ్యురిన్ (బీసీజీ) టీకా అందించేందుకు సిబ్బందికి శిక్షణ అందించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఇక్కడి ఎన్టీపీసీ లోని మిలీనియం హాల్ లో టీబీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమ నిర్వహణపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులకు, పర్యవేక్షణ అధికారులకు, ఆశ నోడల్ పర్సన్, టీబీ నోడల్ పర్సన్స్ కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ జిల్లాల్లోని పెద్దలకు ఉచితంగా బీసీజీ వ్యాక్సినేషన్ అందించేందుకు వీలుగా అవసరమైన కార్యాచరణ చురుకుగా సాగుతోందని, ఈ శిక్షణ తరువాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలో శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు. అదేవిధంగా బీసీజీ వాక్సిన్ సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాగా చిన్న పిల్లలకు ఇచ్చేదని, పెద్దవారికి అడల్ట్ డోస్ ఇస్తారని, ఈ వ్యాక్సిన్ పై అపోహలు పడొద్దని వివరించారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, వెల్నెస్, వ్యాక్సినేషన్ కేంద్రాల్లో వాక్సిన్ ఇచ్చేలా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎవరెవరికి ఇవ్వాలనేది ఇంటింటి సర్వే ఆధారంగా గుర్తిస్తున్నామని అన్నారు. అనంతరం డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్స్ డాక్టర్ విష్ణు, డాక్టర్ అతుల్ నజీమ్, స్టేట్ టి.బి కోఆర్డినేటర్ డాక్టర్ ఆదిత్య, ఎం.ఎస్.ఎచ్ రాజేశ్వర్ వైద్యులకు, వైద్య సిబ్బంది ఇంటి ఇంటికి వెళ్లి సర్వే ద్వారా బీసీజీ వాక్సిన్ అర్హులను గుర్తించి, క్షయ వ్యాధి నివారణ లో ఈ వాక్సిన్ విజయవంతం పై అవగాహన కల్పించారు. ఇంకా ఈ కార్యక్రమం లో జిల్లా ఉప వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి.కృపా బాయి, డాక్టర్ కె.వి.సుధాకర్ రెడ్డి, ప్రోగ్రామ్ అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు తమ లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో 10వ తరగతి ఫలితాలలో అత్యుత్తమ జిపిఎస్ సాధించిన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. సిరిసిల్ల మాన్య ఫంక్షన్ హాల్ లో సిరిసిల్ల సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ జిపిఎస్ సాధించిన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు.ఈ అభినందన సభకు ముఖ్య అతిథిగా డీఈఓ రమేష్ కుమార్,ఎంఈఓ దూస రఘుపతి,సిద్ధార్థ స్కూల్ చైర్మన్ నాగుల సంతోష్ కుమార్ హాజరయ్యారు. పాఠశాలలో 10 జిపిఎస్ సాధించిన నలుగురు విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను శాలువాలతో సత్కరించారు. 9.5 జిపిఏ వరకు సాధించిన విద్యార్థుల తల్లి దండ్రుల ను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని మీ అభిరుచికి అనుగుణంగా కోర్సులను ఎంపిక చేసుకోవాలని గుర్తుచేశారు.విద్యార్థుల తల్లిదండ్రులకు ఇప్పటి నుండి మరింత బాధ్యత పెరిగిందని వారి ఉజ్వల భవిష్యత్తుకు తమ సమయాన్ని కేటాయించి ఉన్నత స్థితికి ఎదిగేటట్లు తోడ్పాటును అందించాలని కోరారు.

# వైభవంగా బీరప్ప కామరాతి లగ్నపట్నం

## - అలరించిన బీరప్ప ఒగ్గు కథ - ఆకట్టుకున్న లగ్నపట్నం

**సూర్య జూలపల్లి**

మండల కేంద్రంలో నూతనంగా నిర్వహించిన శ్రీ మహంకాళి బీరప్ప ఆలయ వార్షిక పట్నాల్లో భాగంగా గత నాలుగు రోజుల నుండి వైభవంగా కొనసాగుతున్న క్రతువులో భాగంగా సోమవారం ఒగ్గు పూజారులు లగ్న పట్నం వైభవంగా నిర్వహించారు. వేకువ జాము నుండే బీరప్ప దేవుని చరిత్రను ఒగ్గు కథ రూపంలో పూసగుచ్చినట్టు,కళ్లకు కట్టినట్టు చెప్పడంతో కురుమలు భక్తిశ్రద్ధలతో కథ వింటూ మైమర్చిపోయారు. కార్యక్రమంలో భాగంగా సోమవారం గొర్లమందలపై బీరన్నలు సరుగు చల్లి దేవుని ఆశీర్వాదంతో మందులు తెచ్చి కురుమలందరు సుఖసంతోషాలతో ఉండాలని దీవించారు.

### బీరప్ప చరిత్ర.

నారదుని గర్వమనుచాలంటే వీరభద్రుడే సరైన వాడని, బీరప్ప అవతారంగా సూరమ్మతల్లి గర్భంలో జన్మించాలని కోరుతారు. ఇదే సమయంలో సూరమ్మ తల్లి కూడా తనకు సంతానం కావాలని కుంపటి గోళం తీసుకొని దేవలోకం మీద పోయడానికి వస్తుందని గమనించిన శివుడు మారువేషంలో ఎదురై ఆమె కు సంతానఫలమిస్తాడు.ఆమె గర్భం దాల్చిందని తన చెల్లెళ్ల ద్వారా తెలుసుకున్న నారదుడు గర్భంలోనే ఆ శిశువును చంపాలనుకుంటాడు గర్భంలో ఉన్న బీరప్ప నారదుని దుష్ట బుద్ధిని కనిపెట్టి అతన్ని ఇంట్లోకి రాకుండ పంపిస్తాడు.నారదుడి పన్నాగం పండక పోయేసరికి తిరిగి వెళ్ళిపోతాడు. సూరమ్మ తల్లి తొమ్మిది నెలల తర్వాత బీరన్నకు జన్మనిస్తుంది. ఎలాగైనా బీరప్పను చంపాలని నారదుడు బ్రాహ్మణ వేషంలో వచ్చి బీరప్ప మేనమామ గండాన పుట్టాడని, మాయమాటలు చెప్పి నారదుని పట్నం పంపించాలని ఆదేశిస్తాడు.అప్పటికే నారదుడు ఏడుగురు కటిక వారిని బీరప్పను దారిలోనే చంపమని పంపిస్తాడు. పల్లకిలో పట్నం తీసుకెళుతున్న బీరప్ప ఈ విషయం గమనించి జనపాల గుండు వరకు రాగానే ఆ గుండు మీద నిజరూపం దాల్చి



తనను చంపడానికి వచ్చిన వారిలో ఐదుగురుని చంపుతాడు. ఇద్దరు మాత్రం తమను చంపవద్దని వేడుకోగా వారిని కూడా వదలక సంహరించి, రానున్న కలియుగం తనకు కురుమలు గుడులుకట్టి పండుగ చేసేదుందని,గుడి ముందర మీరిద్దరూ తగురాళ్లై నిలువాలని దీవిస్తాడు. మహంకాళి గొర్లమంద కాచుకుంటూ గంగ ఒడ్డుకు రాగా బీరప్ప మర్రిచెట్టు మీద ఏడుస్తూ కనిపిస్తాడు. మహంకాళి బీరన్నను చూసి నిన్ను నా కన్నబిడ్డలాగా చూసుకుంటానని కొంగు చాపగా అందులో కటారి జగ్గు వేసి దూకుతాడు. అప్పుడు మహంకాళి తన తమ్ముడే బీరప్ప అని సాకుతుంది. అతను పెద్దయ్యాక అక్క మహంకాళితో మంద మేపడానికి వస్తానంటే అక్క నువ్వు రాజ్యమేలాలి గాని మందలు కాయకూడదంటూ వారిస్తుంటే వినకపోయేసరికి సరే అంటుంది. అతను రోజూ మందను కాస్తుంటే ఒక్కసారిగా ఏడేళ్ల ఎద్దడి వస్తుంది. ఈ మంద మేపడానికి నాగులకొండ పట్నంలో మేత బాగుందని తెలుసుకొని, అక్కడికి మంద మేపడానికి వెళ్తానని అక్క దగ్గర సెలవు తీసుకుంటాడు నారదుడు ఈబీరప్ప తన అల్లుడే అని గుర్తిస్తాడు. ఒకరోజున బీరప్ప మంద దగ్గర దానం చేస్తుంటే త్రిమూర్తులు బీరన్న పెళ్లి చేసుకోవాలనే ఉద్దేశంతో మారు వేషంలో వచ్చి, పెళ్లి కాని వారు దానం చేస్తే తీసుకున్న వారికి ఇచ్చిన వాడికి మంచిది కాదని తెలిపి, అతనికి పెళ్లి చేసుకోవాలనే కోరికను కలిగిస్తారు. అతను అక్క దగ్గరికి వెళ్లి విషయం చెప్పి తనకు మేన మరదలు ఉంటే చెప్పమంటాడు. అప్పుడు అక్క నీ మేనమామ దుర్మార్గుడని వాడితో గెలవలేమని చెబుతుంది.అతను వినకపోయేసరికి ఆమె బీరప్పను పసుపు బట్టలతో తిరిగి రావాలని దీవిస్తుంది. అలాగే అక్క రేణుక ఎల్లమ్మ సహాయం తీసుకోమని చెప్పి పంపుతుంది. బీరప్పగంగ ఒడ్డుకు వెళ్లి రేణుక ఎల్లమ్మ ను కలిసి,తన మరదలుతో పెళ్లి చేసుకోవడానికి సహాయం చేయాలని వేడుకుంటాడు.ఆమె తమ్ముని కోరికను కాదనలేక ఎరుకలి వేషం ధరించి నాగులకొండ పట్నం వెళ్లి నారదుని ఏడుగురు కుమార్తెల్లో ఎవరు నీకు సరైన వారో తెలుసుకొని చెప్తానని వెళ్తుంది.రేణుక ఎల్ల మ్మ నారదునితో నీ కుమార్తెల పెళ్లిళ్లు కావాలంటే మీ తాతలు చేసిన పాపాలు పోవాలని, ఆ పాపాలు పోవాలంటే మీతాతలు తవ్విన బావిలో స్నానాలు చేయమని అప్పుడు పెళ్లిళ్లు జరుగుతాయని చెబుతుంది వారంతా స్నానాలకు బయలుదేరగా రేణుక ఎల్లమ్మ బీరప్పతో నీ ఏడుగురు మరదళ్లలో చిన్న మరదలు కామరతి నీకు సరైన జోడి అని ఆమెను అడ్డగించి తెచ్చుకోమంటుంది. అక్క చెప్పిన ప్రకారం బీరప్ప కామరతిని గుర్తించి ఆమెను తన అక్కల నుండి తప్పించాలని ఆమె బంగారు నగలపెట్టే దాచిపెడతాడు.అప్పుడు కామరాతి ఒంటరిగా చిక్కగా ఆమెకు తను నీ బావని అంటూ విషయం చెప్పగా ఆమె కూడా అతన్ని పెళ్లి చేసుకోవడానికి ఒప్పుకుంటుంది. అయితే మా తండ్రి దగ్గర తాతల ముత్తాతల నాటినుండి దాచిన బంగారం ఉందని అంతా తీసుకొని వస్తానని చెప్పి ఇంటికి వెళ్తుంది. ఆమె ఎంతకీ రాక పోయేసరికి బీరప్ప శివున్ని వేడుకోగా, శివుడు నువ్వు గారడి వేషం కట్టి తెచ్చుకోమంటాడు. అప్పుడు గారడి వేషం కట్టుకొని పోయి గొంగట్లో కామరతిని తీసుకొని వస్తాడు. బీరప్ప పెళ్లి పీటల మీద ఉండగా గొర్రెల మంద మీద దొంగలు పడ్డారని బోయన్న చెబుతాడు. బీరప్పపెళ్లి పీటల మీద కత్తిని నిలిపి వెళ్తాడు. మంద మీది దొంగల్ని పట్టుకొని తిరిగి వచ్చేసరికి ముహూర్తం గడియ మించిపోతుందని బ్రాహ్మణులు కత్తికి కంకణం కట్టి కామరతికి పెళ్లి చేస్తారు.ఆ తర్వాత బీరప్ప దగ్గరికి నారదుడు వచ్చి తప్పయింది క్షమించుమని కోరడంతో శాంతించి క్షమిస్తాడు.

# ఆ మున్నూరు కాపు సంఘం ఎన్నిక చెల్లదు

## - మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్

**సూర్య జగిత్యాల**

ఇటీవల జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడుగా ప్రకటించుకున్న ఎన్నిక చెల్లదని రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ సోమవారం ఒక ప్రకటనలో అన్నారు. జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా బాదినేని రాజేందర్ పటేల్ కొనసాగు తున్నారని అన్నారు. ఇటీవల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా వోడ్నాల రాజ శేఖర్ ఎన్నికైనట్లు ప్రకటించుకున్నారని, అది చెల్లదని తెలిపారు. జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా రాష్ట్ర కమిటీ ద్వారా ఎన్నికైన బాదినేని రాజేందర్ కార్యవర్గమే అసలైనదని అన్నారు. త్వరలో అన్ని మండలాల అధ్యక్షులతో సమావేశం ఏర్పాటు చేసి జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం నూతన కమిటి ఎన్నికలకు నోటిఫికేషన్ ఇస్తామని అన్నారు. జిల్లాలో ఉన్న అన్ని గ్రామ, మండల అధ్యక్షులు, కార్యదర్శుల వారి ఓటింగ్ ద్వారా ఎన్నికలు జరిపి నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. అప్పటి వరకు ఇప్పుడు ఉన్న కార్యవర్గమే కొనసాగుతుందని తెలిపారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

**సూర్య -కోరుట్ల**



నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్ప వణి మండల వ్యవసాయ అధికారి నాగమణి హెచ్చరించారు. సోమవారంకోరుట్ల పట్టణంలో విత్తన అమ్మకాల దుకాణాల పైన టాస్క్ ఫోర్స్ సీఐ సురేష్ బాబు, మండల వ్యవసాయ అధికారి నాగమణిఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తని ఖీలో డీలర్ లకి నకిలీ విత్తనాలు అమ్మకూడదని ఆదేశించారు. విత్త నాలు అమ్మే టప్పుడు రైతులకు పూర్తి వివరాలతో కూడిన రసీదులు ఇవ్వా లని తెలిపారు. లూజు విత్తనాలు కానీ, నకిలీ విత్తనాలు కానీ అమ్మినేటైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా నకిలీ విత్తనాలు నిర్మూలించాలని వారు సూచించారు. తనిఖీలో డీలర్ ల రిజిస్టర్లు, స్టాక్ బోర్డు, లైసెన్సులు, ఇతర ప్రాంతాలు, గోడౌన్లు పరిశీలించారు.

# వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ అసిస్టెంట్ ప్రొఫేసర్ కు డాక్టరేట్ పట్టా

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం రామక్రిష్ణ కాలనీలోని వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో పార్మీ కార్నపీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫేసర్ పని చెస్తున్న బచ్చు రాధికకి ఫార్మసీ రంగంలో డాక్టరేట్ పట్టాను "శ్రీ పద్మవతి మహిళా విశ్వవిద్యాలయం తిరుపతి"అందజేసినట్టు వాగేశ్వరి విద్యా సంస్థల ప్రధాన కార్యదర్శి డా.గంద్ర శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శ్రీ పద్మవతి మహిళా విశ్వవిద్యాలయల ఆచార్యులు డా.బి. శైలజ పర్యవేక్షణలో "డెవలప్మెంట్ అండ్ ఎన్యూషన్ ఆఫ్ నాల్యూ ఆడడ్ యశ్రూమ్ ప్రొడక్ట్స్ ' అను అందుపై నిర్వహించిన పరిశోధనకు గాను డాక్టరేట్ ప్రధానం చేసినట్లు తెలియజేశారు .ఈ సందర్భంగా వాగేశ్వరి విద్యా సంస్థల ప్రధాన కార్యదర్శి డా. గంద్ర శ్రీనివాస్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి డా. జి. శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్లు - సి.హెచ్. ప్రకాశ్ రెడ్డి, వి. వినోద్. కళాశాల ప్రిన్సిపాల్ డా ఏమ్ శ్రీనివాస్ రెడ్డి విభాగాధిపతులు,అధ్యాపకులు అభినందించారు.

# నాట్య మయూరి అవార్డు పొందిన శ్రీవాణి ని అభినందించిన ఎమ్మెల్యే

**సూర్య కోరుట్ల**

గుంటూరు జిల్లా చిలకలూరిపేటలో జరిగిన కళానిలయం వారి జాతీయస్థాయి నృత్య పోటీలలో మీనాక్షి నృత్య కళానిలయం విద్యార్థులు కుమ్మరి శ్రీ గాయత్రి, వంగల శ్రీనిధి నాట్య గురువు శ్రీవాణి పాల్గొన్నారు కళానిలయంవారు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు నాట్య మయూరి అవార్డు ప్రధానం చేశారు నాట్య గురువు తోట. శ్రీవాణి గారికి నవరస నాట్య మయూరి అవార్డును ప్రధానం చేశారు. వీరిని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అభినందించారు .వీరిని మీనాక్షి నృత్య కళానిలయం ముఖ్య న్యాయ సలహాదారు అరుణ్ చారి , గౌరవ అధ్యక్షులు గుర్రాల గంగాధర్, నునుగొండ నరేందర్, శ్రీ భారతి విద్యా నికేతన్ కరస్పాండెంట్ %ఎ%. రమేష్ , ఇన్చార్జ్ %ఎ%. శివ చరణ్ , కళాకారులు మేదిని భుజంగ రావు తో పాటు పలువురు అభినందించారు.





# ఘనంగా ఆదివాసిల భీమన్న ఉత్సవం

**సూర్య బీర్పూర్**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం మంగేలా గోండు గూడెం గ్రామంలో ఆదివాసులు అందరూ కలిసి ప్రతి ఏట జరుపుకునే భీమన్న దేవుని ఉత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆదివారం సాయంత్రం గోదావరికి వెళ్లి భీమన్న దేవుని స్నానం చేయించి పూజలు చేసారు. సోమవారం గోదావరి నుంచి తెచ్చిన గంగజాలం తో భీమన్న గుడిని శుభ్రం చేశారు. డోలు, తుడుం వాయిస్తూ ఆదివాసి సంప్రదాయ నృత్యాలు చేశారు. అందరూ కలిసి ఒక వరుసలో నిలుచుండి పూజలు చేస్తూ అందరూ బాగుండాలని పంటలు బాగా పండాలని ఏ రోగాలు రాకుండా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ పటేల్ పేంద్రం జలపతి, అర్క బీము, పెంద్రం సీతారాం, ఆదివాసి నాయకులు పుర్క రామచందర్, భీమ్రావు, రాంబాబు, శ్రీనివాస్, మానుకు, గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ దంపతులు చుంచు శారద నరేందర్ కుటుంబ సమేతంగా వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

# కొంతంకు కన్నీటి వీడ్కోలు..

## - అంత్యక్రియలకు హాజరైన అశేష జనవాహిని...

## - నివాళులు అర్పించిన ప్రముఖులు..

**సూర్య పెద్దపల్లి**



పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ కౌన్సిలర్, రైల్వే హమాలీ సంఘం అధ్యక్షులు, పంచముఖ హనుమాన్ ఆలయ చైర్మన్ కొంతం శ్రీనివాస్ రెడ్డి గుండెపోటుతో ఆదివారం హఠాన్మరణం చెందారు. మిత్రులతో కలిసి వైష్ణో దేవి ఆలయ దర్శనానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ఢిల్లీ సమీపంలో గుండెపోటు రావడంతో ఆసుపత్రికి తరలించే లోగా మృతి చెందారు. సోమవారం సాయంత్రం శ్రీనివాస్ రెడ్డి పార్థివ దేహాన్ని పెద్దపల్లి లోని స్వగృహానికి తీసుకురాగా కడసారి చూపు కోసం పెద్ద సంఖ్యలో బంధువులు మిత్రులు తరలివచారు. శ్రీనివాసరెడ్డి పార్థివదేహానికి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు మున్సిపల్ చైర్మన్ మమతారెడ్డి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గుజ్జుల రామకృష్ణారెడ్డి బిజెపి రాష్ట్ర నాయకులు గోట్టముక్కల సురేష్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ తదితరులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. శ్రీనివాసరెడ్డి ఆకస్మిక మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అంత్యక్రియలలో పాల్గొనడానికి పెద్ద సంఖ్యలో జనం తరలివచ్చారు. అశేష జనావాహిని అశ్రునయనాల మధ్య బంధంపల్లి లోని హిందూ స్మశానవాటికలో అంత్యక్రియలు పూర్తి చేశారు.

# ఐక్య పోరాటాల ఫలితమే బీడీ కార్మికుల వేతనాలు పెంపు

## -బీడీ కార్మికులకు పెంచిన వేతనాలు మే నెల నుండి అమలు

## - ఏఐటీయూసీ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి సుతారి రాములు

**సూర్య- కోరుట్ల**

తెలంగాణ రాష్ట్రంలోని బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న7 లక్షల మంది బీడీ కార్మికులకు వేతనాలు పెంచుతూ ఒప్పందం కుదిరిందని ఏఐటియుసి అనుబంధమైన తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు తెలిపారు. సోమవారం పట్టణంలోని సిప్రభాకర్ భవన్లో మాట్లాడుతూ గత రెండేళ్ల క్రితం జరిగినబీడీ కార్మికుల వేతనాలు పెంపు కోసం బీడీ యజమానులతో చేసుకున్న ఒప్పందం గడువు గత ఏప్రిల్ నెలలో ముగియడంతోనూతన వేతన ఒప్పందం కొరకు చర్చలు హైదరాబాదులో ఈనెల 25న జరిగిందని అన్నారు.కొత్త వేతన ఒప్పందం ప్రకారంబీడీ కార్మికులకు ఉన్న మూలవేతనంపై



రూపాయలు 4.25 పైసలు పెరుగగా 1000 బీడీలకు మొత్తం కూలి 249రూపాయల 99 పైసలు చెల్లించబడుతుంది అలాగే నెలసరి ఉద్యోగులకు చెక్కర్లకు 1700 ప్యాకింగ్ కార్మికులకు నెలకు 3650 పెంచుతూ ఇరు పక్షాన మధ్య ఒప్పందం కుదిరింది.ఈ నూతన వేతన ఒప్పందం 1 మే 2024నుండి30 ఏప్రిల్ 2026 వరకు ఉంటుందని తెలిపారు.తెలంగాణ బీడీ మ్యానుఫ్యాక్చర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు హితేంద్ర ఉపాధ్యాయ ,కార్యదర్శి ధర్మేంద్ గాంధీ, దేశాయ్ బీడీ ప్రొడక్షన్ మేనేజర్ రస్మికాంత్ పటేల్ ,టెలిఫోన్ బీడీ జనరల్ మేనేజర్ రమన్ భాయ్ పటేల్, చార్ బాయ్ బీడీ పక్షాన ప్రభాకర్ లుపాల్గొన్నారు.బీడీ కార్మిక సంఘాల వైపున ఏఐటీయూసీ నుండి సుతారి రాములు ,బి గోవర్ధన్, ఎండి ముక్కురం, ఐఎఫ్టియునుండి చింత భూమేశ్వర్, సిఐటియు నుండి రమ ,గోపి, బిఎంఎస్ నుండి సుధీర్ కుమార్ ,శ్రీనివాస్ లుఇతర సంఘాల నేత కే ఎన్ స్వామి ,బాలరాజు, హెచ్ఎంఎస్ నుండి మల్లేశం లు పాల్గొన్నారు.



# లైసెన్స్ పొందిన డీలర్ వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి

### - మండల వ్యవసాయ అధికారి నాగమణి

**సూర్య- కోరుట్ల**

రైతులు లైసెన్స్ పొందిన డీలర్ వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ అధికారి నాగమణి రైతులకు సూచించారు. సోమవారం కోరుట్ల మండలం లోని సంగెం, అయిలా పూర్, జోగినిపల్లె గుమ్లా పూర్ మరియు వెంకటా పూర్ గ్రామాలలో నకిలీ విత్తనాలు నిర్మూలన పైన వ్యవసాయ శాఖ వారు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయం లో తీసుకోవలసిన జాగ్రత్తలను అధికారులు తెలిపారు, విత్తనాలు కేవలం లైసెన్స్ పొందిన విత్తన డీలర్ ల వద్ద కొనుగోలు చేయాలని కోరారు. యెట్టి పరిస్థితి లో లూజు విత్తనాలు కొనకూడదు అని సూచించారు.రాత్రి పూట అక్రమంగా వీధులవెంబడి అమ్మే విత్తనాలు కొనవద్దు అని కోరారు. విత్తనాలు కొనే డీలర్ వద్ద తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని తెలిపారు, రసీదు పైన తేది, విత్తనాల రకం, బరువు తప్పనిసరి చూసుకోవాలని తెలిపారు, బీటీ 3 రకం పత్తి విత్తనాలు వాడవద్దని కోరారు. ఎవరైనా అక్రమంగా విత్తన అమ్మకాలు జరిపినట్టు ఉంటే తెలపాలని కోరారు. సంగెం గ్రామంలో వ్యవసాయ అధికారి నాగమణి , ఏఈఓ నరేష్, అయిలాపూర్ గ్రామంలో ఏఈఓ మమత, వెంకటాపూర్, గుమ్మ పూర్ గ్రామంలో ఏ ఈ ఓ సంధ్య మరియు జోగిని పల్లె గ్రామం లో ఏ ఈ ఓరాఘవేంద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు ఇట్టి కార్యక్రమాలలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# కరాటే లో బ్లాక్ బెల్ట్ సాధించిన తుంగూర్ క్రీడాకారిణి గొల్లపెల్లి శృతి

**సూర్య బీర్పూర్**



కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఈ నెల 26 వ తేదీ ఆదివారం రోజున ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్ లు, సర్టిఫికెట్ ల ప్రధానోత్సవ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన గొల్లపెల్లి శృతి పాల్గొని కటా, కుమితే ( ఫైట్ ) అంశాల్లో విశేష ప్రతిభ కనబర్చి కరాటే లో ప్రతిష్టాత్మకమైన బ్లాక్ బెల్ట్ సాధించి కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ %à% చీఫ్ ఎగ్జామినర్ వసంత్ కుమార్ చేతుల మీదుగా బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్ అందుకుందని కోచ్, జగిత్యాల జిల్లా కరాటే అసోసియేషన్ అధ్యక్షులు మద్రిపెల్లి శ్రీనివాస్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా కోచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గత 12 సంవత్సరాల క్రితం బీర్పూర్ మండలం లోని తుంగూర్ ప్రభుత్వ పాఠశాల కరాటే శిక్షణ ప్రారంభించి ఇప్పటి వరకు వివిధ స్థాయిలో బెల్ట్ సాధించటమే కాకుండా 32 రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో 28 పథకాలు, 16 జాతీయ స్థాయి పోటీల్లో 14 పథకాలు సాధించి అంతర్జాతీయ పోటీల్లో పథకం సాధించటమే ధ్యేయంగా సాధన చేస్తున్నట్లు వివరించారు. బ్లాక్ బెల్ట్ సాధించిన శృతి మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా శిక్షణ ఇస్తున్న కోచ్ కి నా శిక్షణ కు సహకరించిన తల్లితండ్రులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. బ్లాక్ బెల్ట్ సాధించిన క్రీడాకారిణి కరీంనగర్ రూరల్ ఏ సి పి వెంకట రమణ,కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె వసంత్ కుమార్, సీనియర్ కరాటే మాస్టర్ యం. లింగయ్య, ఎ. కాంతారావు, టి. నరేష్, ఎ. సంతోష్, ఆర్. రాము తదితరులు అభినందించారు.

# జెడ్పీ డిప్యూటీ సీఈఓ సేవలు ప్రశంసనీయం

## -ఆత్మీయ సమ్మేళనంలో అభినందించిన వక్తలు

**సూర్య- కోరుట్ల**

నిజామాబాద్ జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్య నిర్వహణ అధికారి (డిప్యూటీ సీ.ఈ.ఓ) దొంతుల సుందర వరదరాజన్ అందించిన సేవలు అభినందనీయం అని వక్తలు కొనియాడారు. ఆయన ఈ నెల 31న పదవీ విరమణ చేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని బంధుమిత్రులు, వివిధ శాఖల అధికారులు ఆదివారం సాయంత్రం ఆయన స్వస్థలం అయిన కోరుట్ల లోని పి.బి. ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. డిప్యూటీ సీఈఓ సుందర వరదరాజన్ ను పూలమాలలు శాలువాలతో సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. గ్రామ డెవలప్ మెంట్ అధికారిగా (విడివో ) గా ప్రభుత్వ విధుల్లో చేరిన సుందర వరదరాజన్, ఎలాంటి రిమార్క్స్ లేకుండా పంచాయతీరాజ్ శాఖలో 35 సంవత్సరాల సర్వీస్ ను పూర్తి చేసుకోవడం ఎంతో గొప్ప విషయమని అభినందించారు. వివిధ హోదాలలో ఆయన అందించిన సేవలను అధికారులు, బంధు మిత్రులు కొనియాడుతూ, శేష జీవితం ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. కాగా, తన ఉద్యోగ నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికి సుందర వరదరాజన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జెడ్పి సీఈవో గౌతంరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి లక్ష్మీనారాయణ, మిత్రులు, బంధువులు వారిని ఘనంగా శాలువాతో సన్మానించారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ వెంకట్ రెడ్డి, బి సి డబ్ల్యు ఓ సాయి బాబా, అడిషనల్ పిడి మదన్ మోహన్, ఏ పి డి బాలే శివాజి, మెడికల్ కాలేజి అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. దినేష్, సి పి ఓ రాజారాం, పి ఎ టు కమీషనర్ మణికంఠేశ్, పాలిటెక్నిక్ కాలేజి ప్రిన్సిపల్ నరేశ్, డి ఎల్ పి ఓ సురేందర్, పి.ఆర్.డి ఈ హరీష్, డిఎండబ్ల్యూఓసర్వర్ మియా అధికారులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.



# విత్తనాల కొనుగోలు పై రైతులకు అవగాహన

**సూర్య మల్యాల**

మల్యాల మండలంలోని పోతారం, మల్యాల గొల్లపల్లి, రాంపూర్, ఒబులపూర్, రాజారాం, తక్కల్లపల్లి, బల్వంతపూర్ గ్రామాలలో విత్తనాల కొనుగోలు పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి బి వాణి మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా విత్తనాలను కొనుగోలు చేసేటప్పుడు కంపెనీ లేబుల్, లేబుల్ గడువు కాల పరిమితి కొనుగోలు రసీదును తీసుకోవాలని తెలిపారు. పంట కాలం పూర్తయ్యేవరకు రసేదును, విత్తనసంచులను భద్రపరుచుకోవాలని అన్నారుపత్తి విత్తనాలను లైసెన్స్ పొందిన షాపు లోనే కొనాలని, %దీ+ ××% విత్తనాలను కొనుగోలు చేయాలని ఎవరైనా బయటి వ్యక్తులు లూజు విత్తనాలను పాలిథిన్ కవర్లో కానీ, గుడ్డ సంచులు లలో అమ్మిన యెడల సమాచారం ను అందించాలని సూచించారుఈ కార్యక్రమంలో మండల వ్యసాయాధికారి చంద్ర దీపక్, ఏ ఈ ఓ లు కారుణ్య కుమార్, ప్రశాంత్, మంజుల, శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు



# ఫర్టిలైజర్ విత్తనాల దుకాణాల్లో అధికారుల సోదాలు...

**సూర్య మల్యాల**

మండలంలోనీ విత్తనాల దుకాణాల్లో వ్యవసాయ అధికారులు మరియు పోలీసులు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు చేపట్టారుదుకాణాల్లో స్టాక్, అమ్మిన రసీదులు, పలు రికార్డులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రతి కొనుగోలుదారుకు రసీదు కచ్చితంగా ఇవ్వాలన్నారు ఇవ్వాలన్నారు ఈ కార్యక్రమంలో సిఐ నీలం రవి ఎస్ఐ అబ్దుల్ రహీం మండల వ్యవసాయ అధికారి చంద్రు దీపక్ తదితరులు పాల్గొన్నారు



# విత్తన కొనుగోళ్లలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన.

**సూర్య, రాయికల్**

రాయికల్ మండలం లోని ఇటిక్యాల,రామారావు పల్లె, కుమ్మరిపల్లె, మహితాపూర్, అల్లిపూర్,కుర్మపల్లె,ఆలూర్,రాజనగర్ గ్రామాలలో విత్తనాల కొనుగోళ్లలో తీసుకోవలసిన జాగ్రత్తల గూర్చి వ్యవసాయ అధికారులు అవగాహన సదస్సులు నిర్వహించారు.ఇట్టి సదస్సు లో భాగంగా వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధీకృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయధికారి ముక్తేశ్వర్, ఏఈవోలు పద్మావతి, రాజేష్,మత్తయ్య ,సృజన రైతులు పాల్గొన్నారు.

# జవహర్లాల్ నెహ్రూకు ఘన నివాళులు

**సూర్య -కోరుట్ల**



భారత దేశ ప్రథమ ప్రధానమంత్రి నవభారత నిర్మాత పండిట్ జవహర్లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా ఆయన కు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు సోమవారం ఘనంగా నివాళులు అర్పించారు. కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో జరిగిన కార్యక్రమంలో పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, జగిత్యాల జిల్లా మైనారిటీ కాంగ్రెస్ కార్యదర్శి ఎండి రఫీ, మాజీ కేడీసీసీ డైరెక్టర్ నాగునూరి గంగాధర్ గౌడ్, నూతిపెల్లి రాజ%శీ%, రిజ్వాన్ తదితరులు ఉన్నారు.